**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 85 | బుధవారం, అక్టోబర్ 23, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# ‘హాన్’ను ఎలా పునరుద్ధరించారు?



**నదికి తిరిగి జీవం పోసిన విధానాన్ని అడిగి తెలుసుకున్న పొంగులేటి బృందం**

**సియోనామ్ వాటర్ రిసోర్స్ రికవరీ ప్లాంట్ సందర్శన**

**యంగ్‌వన్ కార్పొరేషన్ ఛైర్మన్, సీఈవో కీ హాక్ సంగ్‌తో భేటీ**

**సియోల్‌లో రెండోరోజు పర్యటన**

హైదరాబాద్: మూసీ పునరుద్ధరణపై అధ్యయనానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో దక్షిణ కొరియాలోని సియోల్ వెళ్లిన అధికారుల బృందం రెండో రోజైన మంగళవారం అక్కడ విస్తృతంగా పర్యటించింది. తొలుత హాన్ నదిని సందర్శించి నది పునరుద్ధరణ పనులను పరిశీలించింది. ఒక ప్పుడు మురికి కాలువలా ఉన్న నదికి జీవం పోసిన విధానాన్ని మంత్రులు పొంగులేటి, పొన్నం అక్కడి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. సియోల్‌లో నీటి సరఫరా, పర్యావరణ, ఆర్థిక వ్యవస్థకు ఈ నది ఎలా కీలకంగా మారిందో అక్కడి అధికారులు వారికి వివరించారు. అనంతరం మంత్రుల బృందం దక్షిణ కొరియాకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత వస్త్ర తయారీ సంస్థ యంగ్‌వన్ కార్పొరేషన్ ఛైర్మన్, సీఈవో ‘కీ హాక్ సంగ్’తో సమావేశమైంది. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో వస్త్ర తయారీ పరిశ్ర మలు ఏర్పాటు చేసేందుకు ఇటీవల ముందు కొచ్చిన ఆయన.. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభిస్తామని మంత్రులకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఏర్పాటైన ఫ్యాషన్ టెక్నాలజీ యూనివర్సిటీ, స్కిల్స్ యూనివర్సిటీ గురించి పొంగులేటి, పొన్నం ఆయనకు వివరించారు. ఆ తర్వాత సియోల్ లోని సియోనామ్ వాటర్ రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను అధికారుల బృందం సందర్శించింది. నీటి శుద్ధీక రణ ఎలా జరుగుతోందో


(మిగతా 2వ పేజీలో)






# గేమ్ చేంజర్‌గా డ్రోన్.. 15 రోజుల్లో పాలసీ

**నాడు టెలికాం నియంత్రణల సడలింపు..**

**ఇప్పుడు డ్రోన్ డీరెగ్యులేషన్ సాధిస్తాం**

**డ్రోన్‌దే భవిష్యత్.. డేటాయే సంపద..**

**తయారీకి ఓర్వకల్లులో 300 ఎకరాలిస్తాం**

**డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన**

అమరావతి, అక్టోబరు 22 : ప్రధాని మోదీ .. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు తాను ఉండగా సాంకేతి కతలో ఇండియాను ఎవరూ తాకలేరని, ఆంధ్రప్రదేశ్‌ను ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని ప్రైవేటు కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం జరిగిన అమరావతి డ్రోన్ సమ్మిట్ - 2024కు ముఖ్యమంత్రి అధ్యక్షత


(మిగతా 2వ పేజీలో)




## కుల, మత రహిత కాలమ్ ఉండాల్సిందే

2017లో దాఖలైన పిల్‌లో విచారణ ముగించిన హైకోర్టు ధర్మాసనం



## ఇంటి పక్కనే అత్యాచారం... అయినా జగన్ పట్టించుకోలేదు: అనిత



## సీఎం సహాయనిధికి రూ.18.69 కోట్లు

డిప్యూటీ సీఎం భట్టికి చెక్కును అందిస్తున్న విద్యుత్ ఉద్యోగులు



## ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి... అన్నివిధాలా సహకరిస్తాం: మోదీ

**పుతిన్‌కు మరోసారి స్పష్టం చేసిన మోదీ**

**నేడు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ**

కజాన్: రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి తక్షణం శాంతియుత పరిష్కారం కనుగొనాల్సిన అవసరముందని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. ఈ దిశగా ఎలాంటి సాయమైనా చేసేందుకు భారత్ సదా సిద్ధమని ప్రకటించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ఈ మేరకు హామీ ఇచ్చారు. 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మంగళవారం రష్యాలోని కజాన్ నగరం చేరుకున్నారు. గత మూడు నెలల్లో మోదీ రష్యా వెళ్లడం ఇది రెండోసారి. కజాన్ చేరిన కాసేపటికే ఆయన పుతిన్‌తో సమావేశమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధంతో పాటు


(మిగతా 2వ పేజీలో)


# అవమానాలు చాలు.. ఇకనైనా బతకనివ్వండి

**ఈరోజు మమ్మల్ని కాంగ్రెస్ పార్టీ చంపేసింది**

**ఎన్జీవో పెట్టుకుని ప్రజలకు సేవ చేస్తా**

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిసంచలన వ్యాఖ్యలు**

**గంగారెడ్డి హత్యతో తీవ్ర భావోద్వేగం**



జగిత్యాల: ‘అవమానాలు చాలు.. ఇకనైనా బతకనివ్వండి. ఈ రోజు మమ్మల్ని కాంగ్రెస్ పార్టీ చంపేసింది. ఎన్జీవో పెట్టుకోనైనా ప్రజలకు సేవ చేస్తా..’అంటూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తన ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురికావడంతో జీవన్‌రెడ్డి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన ఒకానొక దశలో కాంగ్రెస్ పార్టీ చంపిందని వ్యాఖ్యానించారు. నాలుగు దశాబ్దాలపాటు పార్టీకి సేవ చేస్తే మంచి బహుమతి ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశాడు. గంగారెడ్డి హత్యతో ఆందోళనకు దిగిన జీవన్‌రెడ్డికి మద్దతుగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జగిత్యాలకు రాగా ‘నీకో దండం.. నీ పార్టీకో దండం.. ఇకనైనా బతకనివ్వండి..’అంటూ దండం పెడుతూ వ్యాఖ్యానించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ జీవన్‌రెడ్డికి ఫోన్ చేసి హత్యకు దారి తీసిన పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రయత్నించగా మధ్యలోనే ఫోన్ కట్ చేశారు. ‘ఒకప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏకైక ఎమ్మెల్యేగా ఉన్న. అయినా బీఆర్ఎస్ వైఫల్యాలు, ఉద్యోగుల సమస్యలు, మహిళల సమస్యలు, రైతుల సమస్యలు ఇలా అన్నీ లేవనెత్తి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశా. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో నా స్థానం ఎక్కడో


(మిగతా 2వ పేజీలో)




## కొనసాగుతున్న బాంబు బెదిరింపులు

న్యూఢిల్లీ: దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులకు బాంబు బెదిరింపు హెచ్చరికలకు తెరపడటం లేదు. సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు సుమారు 50 విమానాల్లో బాంబులు పెట్టామంటూ ఆగంతకులు సోషల్ మీడియా ద్వారా బెదిరించారు. ఇందులో ఎయిరిండియా, ఇండిగోకు చెందిన 13 చొప్పున విమానాలు, ఆకాశ ఎయిర్‌కు చెందిన 12, విస్తార విమానాలు 11 ఉన్నాయి. బెదిరింపుల నేపథ్యంలో సోమవారం రాత్రి ఇండిగో తన మూడు సర్వీసులను సౌదీ అరేబియా, ఖతార్‌లకు మళ్లించాల్సి వచ్చింది. అయితే, ఇవన్నీ వట్టివేనని తేలింది. తాజా ఘటనతో కలిపి 9 రోజుల్లో 170కి పైగా విమాన సర్వీసులకు బెదిరింపులు అందినట్లయింది. బాంబు హెచ్చరికల కారణంగా


(మిగతా 2వ పేజీలో)

# గేమ్ చేంజర్‌గా డ్రోన్..15 రోజుల్లో పాలసీ



వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..చైనా, జపాన్, యూరోపియన్ దేశాల్లో యువత సంఖ్య తగ్గుతోందన్నారు. భారతదేశంలో యువత గణనీయంగా ఉండటమే ఆర్థికంగా దేశ ఎదుగుదలకు కారణమవుతుందని చెప్పారు. "రాష్ట్రాన్ని భవిష్యత్తు గేమ్ చేంజర్‌గా డ్రోన్‌లు మారుస్తాయి. అమరావతిని డ్రోన్ కేపిటల్‌గా మలుస్తాం. డ్రోన్ సమ్మిట్‌లో వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి 15రోజుల్లో డ్రోన్ పాలసీ తీసుకువస్తాం. దీని సేవలు విస్తృతంగా వినియోగించుకునేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌తో అనుసంధానిస్తాం. వ్యవసాయం, మౌలిక సదుపాయలు, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వైద్యసేవలకు డ్రోన్‌లను వినియోగించుకునేలా పరిశోధనలు సాగాలి" అని సీఎం కోరారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**ఆవిష్కరణలపై మోదీకి ఆసక్తి**

ప్రధాని మోదీ ఇంగ్లీషును బాగా మాట్లాడటంతోపాటు సాంకేతికతను త్వరగా అర్థం చేసుకోగలుగుతారని సీఎం చంద్రబాబు కితాబు ఇచ్చారు. నూతన అవిష్కరణలపై ప్రధాని మోదీ ఆసక్తిని చూపుతారని కొనియాడారు. "గతంలో టెలికాం నియంత్రణను తగ్గించేందుకు నాటి ప్రధాని వాజపేయీ సహకరించారు. ఇప్పుడు డ్రోన్‌లను ఎగురవేయడంపై ఉన్న ఆంక్షలూ..నియంత్రణను ఎత్తివేసేందుకు ప్రధా ని మోదీ సహకరిస్తారనే నమ్మకం నాకుంది" అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో డ్రోన్ వినియోగాన్ని విస్తృతపరుస్తామన్నారు. " డ్రోన్‌ల ఎగురవేతపై ఆంక్షలు తగ్గించేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు ప్రయత్నించాలి. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాలను డ్రోన్ అకాడమీ, తయారీ, పైలట్ శిక్షణా కేంద్రాల కోసం కేటాయిస్తాం. గతంలో ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని కోరాను. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. డ్రోన్ వినియోగంపై ఆంక్షలు సడలిస్తే .. అవి ఇంకా మరిన్ని సేవలు అందిస్తాయి" అని సీఎం వివరించారు.

**యువకుడినైనా బాబుతో నేను పోటీ పడలేను: రామ్మోహన్**

డ్రోన్ కేపిటల్‌గా అమరావతిని మార్చడంలో రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తానని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు భరోసా ఇచ్చారు. "డ్రోన్ సమ్మిట్ ఎన్నికల కోసం కాదు...యువత భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్నాం. యువకుడినైన నేను..సీఎం చంద్రబాబు వినూత్న ఆలోచనలతో పోటీ పడలేకపోతున్నాను. రాష్ట్రంలో డ్రోన్ల తయారీ రంగానికి ప్రోత్సాహకాలు అందిస్తాం" అని హామీ ఇచ్చారు.

"విజయవాడ వరదలప్పుడు డ్రోన్ సేవలను వినియోగించుకోవాలన్న ఆలోచన వచ్చింది. హెలికాప్టర్ల ద్వారా ఆహారం వరద ప్రాంతాల్లో పైనుంచి కిందకు వదిలేయడంవల్ల అవి ఎక్కువగా నీటిలో పడి పాడైపోయేవి. ఎత్తులో ఉన్న భవనాలపైకి విసరాలన్నా వీలయ్యేదికాదు. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న డ్రోన్లను రప్పించాం. వ్యవసాయనికి వాడే ఆ డ్రోన్‌ల సాయంతో లక్షన్నర మంది బాధితులకు ఆహారం అందించాం. డ్రోన్ల వినియోగం వ్యవసాయం, మౌలిక సదుపాయలు, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వైద్యసేవలకూ విస్తరించాలి. ఇందుకు డ్రోన్ల డీరెగ్యులేషన్ జరగాలి"

**- సీఎం చంద్రబాబు**

# ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి... అన్నివిధాలా సహకరిస్తాం: మోదీ

పలు అంశాలపై నేతలిద్దరూ లోతుగా చర్చించుకున్నారు. "ఉక్రెయిన్ సంక్షోభానికి తెర దించే విషయమై మీతో నేను నిత్యం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నా. నేను ముందునుంచీ చెబుతున్నట్టుగా ఏ సమస్యకైనా శాంతియుత పరిష్కారమే ఏకైక మార్గం" అని ఈ సందర్భంగా పుతిన్‌కు మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఆయనతో అన్ని విషయాలపైనా అర్థవంతమైన చర్చ జరిగినట్టు అనంతరం ప్రధాని వెల్లడించారు. ఉక్రెయిన్‌పై రెండేళ్లకు పైగా జరుపుతున్న యుద్ధాన్ని విరమించేలా పుతిన్‌ను ఒప్పించి సంక్షోభానికి తెర దించగలిగింది మోదీ ఒక్కరేనని ప్రపంచ దేశాధినేతలంతా అభిప్రాయపడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారి భేటీకి అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. రెండు రోజుల పాటు జరగనున్న బ్రిక్స్ సదస్సులో భాగంగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో కూడా మోదీ సమావేశమయ్యారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ఆయన బుధవారం భేటీ కానున్నారు. విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ మేరకు వెల్లడించారు.

**నాకు, మోదీకి మధ్య అనువాదం అవసరమే లేదు: నవ్వులు పూయించిన పుతిన్**

మోదీతో భేటీ సందర్భంగా పుతిన్ చేసిన వ్యాఖ్యలు నవ్వులు పూయించాయి. "భారత్‌తో రష్యా బంధం ఎంత బలంగా ఉందంటే నా మాటలను అర్థం చేసుకోవడానికి బహుశా మీకు అనువాదం కూడా అవసరం లేదేమో!" అని మోదీని ఉద్దేశించి పుతిన్ అన్నారు. దాంతో ప్రధానితో సహా భేటీలో పాల్గొన్న ఇరు దేశాల ఉన్నతాధికారులు తదితరులంతా చిరునవ్వులు చిందించారు. భారత్‌తో రష్యా బంధం అత్యంత ప్రత్యేకమైనది. ఎంతో దృఢమైనది. అది నానాటికీ మరింతగా బలపడుతోంది" అని ఈ సందర్భంగా పుతిన్ అన్నారు. అంతర్జాతీయంగా బ్రిక్స్ కూటమి ప్రాధా న్యం నానాటికీ పెరుగుతోందని మోదీ అభిప్రాయపడ్డారు. "కీలకమైన అంతర్జాతీయ అంశాలపై చర్చలకు బ్రిక్స్ ప్రధాన వేదికగా మారుతోంది. అభివృద్ధి, పరస్పర సహకారం, వాతావరణ మార్పులు, ఆర్థిక సహకారం, దేశాల మధ్య పలు రకాలైన కీలక సరఫరా వ్యవస్థల నిర్మాణం వంటివాటిపై నూతన ఆలోచనల కలబోతకు కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. గతేడాది పలు కొత్త దేశాలు బ్రిక్స్ సభ్యులుగా చేరాయి. మరెన్నో దేశాలు చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ శాంతి, ప్రగతికి సంబంధించిన పలు కీలక అంశాలపై బ్రిక్స్ దేశాధినేతలతో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నా" అని పేర్కొన్నారు. ఈ కూటమి 2006లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనాలతో బ్రిక్ పేరిట ఏర్పాటైంది. 2010లో దక్షిణాఫ్రికా చేరికతో బ్రిక్స్‌గా మారింది. గతేడాది ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ కూడా కూటమిలో చేరాయి.

**కాల పరీక్షకు నిలిచిన బంధం: మోదీ**

గత మూడు నెలల్లోనే రష్యాలో ఇది తన రెండో పర్యటన అని మోదీ గుర్తు చేసుకున్నారు. "ఇరు దేశాల మధ్య నానాటికీ బలపడుతున్న ప్రగాఢ బంధానికి, స్నేహానికి, సమన్వయానికి ఇది సూచిక. రష్యా, భారత మైత్రి కాలపరీక్షకు నిలిచిన బంధం. భారత ఆర్థికాభివృద్ధిలో, భద్రతలో రష్యాది కీలక పాత్ర" అంటూ ప్రస్తుతించారు. చరిత్రాత్మక కజాన్ నగరంలో భారత్ నూతన కాన్సులేట్‌ను తెరవడం పట్ల ఆనందంగా ఉందని ఈ సందర్భంగా మోదీ అన్నారు. గత జూలైలో కూడా ఆయన రష్యాలో పర్యటించడం తెలిసిందే. ఆ సందర్భంగా పుతిన్‌తో జరిగిన శిఖరాగ్ర భేటీలో పలు విషయాలపై లోతుగా చర్చించారు.

# ఆరబోసిన ధాన్యం నీటిపాలు

### చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వరదలో కొట్టుకుపోయిన ధాన్యం
### సకాలంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం



చౌటుప్పల్: సకాలంలో ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోముడంతో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటంతా నీటిపాలు చేయాల్సి వచ్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో మంగళవారం సాయంత్రం కురిసిన ఆకస్మిక భారీ వర్షానికి స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం రాశులు కొట్టుకుపోయాయి. ధాన్యాన్ని ఎండలో ఆరబెట్టుకుని తిరిగి కుప్పలు పోసుకునే సమయంలో వర్షం రావడంతో రైతులు ఏమి చేయాలో తెలియక పరుగులుమొట్టారు. అప్పటికప్పుడు ధాన్యాన్ని కుప్పలుగా పోసుకున్నారు. పట్టాలు కప్పుకున్నారు. పెద్ద ధాన్యం కుప్పలను ట్రాక్టర్లతో దగ్గరకు చేర్చుకునే ప్రయత్నం చేశారు. అయినా వర్షం భారీగా కురవడంతో వరద నీటి ప్రవాహంలో ధాన్యం కుప్పలు కొట్టుకుపోయాయి. దీంతో రైతులు బోరున విలపించారు.

# నగరంలో సీఆర్‌పీఎఫ్ స్కూల్‌కు బాంబు బెదిరింపు

### బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు.. బాంబు లేదని నిర్ధారణ



జవహర్‌నగర్: ఢిల్లీలోని ఓ సీఆర్పీఎఫ్ పాఠశాల ప్రహరీ వద్ద మూడు రోజుల కిందట బాంబు పేలుడు సంభవించిన ఘటనను మరువక ముందే హైదరాబాద్ శివారులోని జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సీఆర్పీఎఫ్ పాఠశాలకు వచ్చిన బాంబు బెదిరింపు సందేశం మంగళవారం కలకలం రేపింది. గుర్తుతెలియని దుండగులు సోమవారం అర్ధరాత్రి సీఆర్పీఎఫ్ పాఠశాలకు ఈ%-%మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు సందేశం పంపారు. జవహర్‌నగర్ సీఆర్పీఎఫ్ పాఠశాలతోపాటు ఢిల్లీలోని రోహిణి, ద్వారకాలోగల సీఆర్పీఎఫ్ పాఠశాలలో బాంబులు అమర్చినట్లు అందులో పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పాఠశాల ప్రారంభమయ్యాక యాజమాన్యం ఈ-మెయిల్‌ను చూసి అప్రమత్తమైంది. వెంటనే విద్యార్థులను బస్సుల్లో ఇళ్లకు తరలించడంతోపాటు పోలీసులకు సమాచారం అందించింది. దీంతో సీఆర్పీఎఫ్, ఆర్‌ఏఎఫ్ పోలీసులతోపాటు రాచకొండ సీపీ సుధీర్‌బాబు, మల్కాజిగిరి డీసీపీ పద్మజ, కుషాయిగూడ ఏసీపీ మహేశ్, జవహర్‌నగర్ సీఐ సైదయ్య పాఠశాలకు చేరుకొని పరిసర ప్రాంతాలను, పాఠశాల భవనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జాగిలాలతో, బాంబు స్క్వాడ్‌తో అనువనవూ గాలించి బాంబు లేదని నిర్ధారించారు. తమిళనాడు డిప్యూటీ సీఎం సతీమణి పేరున కొందరు దుండగులు ఫేక్ ఐడీ సృష్టించి ఇలాంటి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

# కొనసాగుతున్న బాంబు బెదిరింపులు

బెంగళూరు-జెడ్డా సర్వీసును దోహా(ఖతార్)కు, కోజికోడ్-జెడ్డా విమానాన్ని రియాద్(సౌదీ అరేబియా)కు, ఢిల్లీ-జెడ్డా సర్వీసును మదీనా(సౌదీ అరేబియా)కు మళ్లించామని ఇండిగో తెలిపింది. ప్రయాణికులందరినీ సురక్షితంగా దించి వేసి, విమానంలో పూర్తి స్థాయిలో తనిఖీలు జరిపామని వివరించింది. ఢిల్లీ-దమ్మమ్, ఇస్తాంబుల్-ముంబై, ఇస్తాంబుల్-ఢిల్లీ, మంగళూరు-ముంబై, అహ్మదాబాద్-జెడ్డా, హైదరాబాద్-జెడ్డా, లక్నో-పుణే విమానాలకు కూడా బాంబు హెచ్చరికలు అందాయని ఇండిగో వెల్లడించింది. అయితే, ఎయిరిండియా తమ విమాన సర్వీసులకు అందిన బాంబు బెదిరింపులపై ఎటువంటి ప్రకటన చేయలేదు. సోషల్ మీడియా ద్వారా తమ విమానాలకు కూడా బెదిరింపులు వచ్చాయని విస్తార ప్రతినిధి చెప్పారు. మిగతా వివరాలను ఆయన తెలపలేదు. బాంబు బెదిరింపులు వట్టివేనని తెలిసినా, ఈ విషయాన్ని సీరియస్‌గానే తీసుకుంటున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. 1982 నాటి సప్రెషన్ ఆఫ్ అన్ లాఫుల్ యాక్ట్స్ ఎగెనెస్ట్ సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ యాక్ట్(ఎస్‌యూఏఎస్‌సీఏ)కు సవరణలు చేయాలని కేంద్రం యోచిస్తోంది. దీని ప్రకారం బెదిరింపులకు పాల్పడే వారిని కోర్టు ఉత్తర్వులతో పనిలేకుండానే వెంటనే అరెస్ట్ చేసి, విచారణ చేపట్టేందుకు అవకాశమేర్పడుతుంది. అలాగే, దోషులకు కఠిన శిక్షలు పడేలా విమాన భద్రతా నిబంధనలను మార్చాలని కూడా కేంద్రం భావిస్తోంది.

**9 రోజుల్లో రూ.600 కోట్ల నష్టం**

తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న బాంబు బెదిరింపుల కారణంగా విమానయాన సంస్థలకు రూ.600 కోట్ల మేర నష్టం వాటిల్లి ఉంటుందని విమానయాన సంస్థల మాజీ అధికారులు అంటున్నారు. దేశీయ విమానాలకైతే నష్టం సుమారుగా రూ.1.5 కోట్ల చొప్పున, అంతర్జాతీయ సర్వీసులకైతే రూ.5 కోట్ల నుంచి రూ.5.5 కోట్ల వరకు నష్టం ఉంటుందని చెప్పారు. దేశీయ, అంతర్జాతీయ విమానాలకు కలిపి సగటున రూ.3.5 కోట్ల మేర నష్టం ఉంటుందని, ఈ లెక్కన 170 విమానాలకు కలిపి ఈ నష్టం రూ.600 కోట్ల వరకు ఉంటుందని వారు అంచనా వేశారు. ఎయిర్ పోర్టులో పార్కింగ్ చార్జీలు, ఇంధనం వంటి ప్రత్యక్ష ఖర్చులతోపాటు ఇతర విమానాల షెడ్యూళ్లపై పడే పరోక్ష ప్రభావాన్ని కూడా లెక్కించాల్సి ఉంటుందన్నారు. ఇందులో చిన్న, పెద్ద విమానాలు, వాటి ప్రయాణ వ్యవధిని బట్టి కూడా నష్టం వేర్వేరుగా ఉంటుందని చెప్పారు.

# 'హాన్'ను ఎలా పునరుద్ధరించారు?

పరిశీలించింది. సియోల్‌లోపాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వచ్చిన వ్యర్థ జలాలను ఈ కేంద్రాలు శుభ్రపరుస్తాయి. రోజుకు 16.3 లక్షల లీటర్ల మురుగునీటితోపాటు 4 వేల కిలోలీటర్ల వ్యర్థాలను శుద్ధి చేస్తాయి. ఈ సామ ర్థ్య ం ప్రపంచంలోనే 9వ అతిపెద్ద ప్లాంటుగా గుర్తింపు పొందింది. ఇదే కేంద్రంలో హాన్ నది నీటి స్వచ్ఛతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తారు.

**ప్రతిపక్షాలు సహకరించాలి**

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు అమలయ్యేందుకు ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సియోల్ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగం చేయాలని తమ ప్రభు త్వం భావిస్తోందన్నారు. నిర్వాసితులకు ఎలాంటి కష్టం రానివ్వబోమని.. పునరావాసంతోపాటు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పొన్నం హామీ ఇచ్చారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి తలపెట్టిన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుతో హైదరాబాద్ మరో సియోల్ నగరంగా రూపాంతరం చెందుతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# ఇంటి పక్కనే అత్యాచారం... అయినా జగన్ పట్టించుకోలేదు: అనిత

అమరావతి, అక్టోబరు 22 : 'జగన్ సీఎంగా ఉండగా తన ఇంటికి కూత వేటు దూరంలో ఒక దళిత యువతిపై కాబోయే భర్త ఎదురుగా సామూహిక అత్యాచారం జరిగితే ఆయన ఆ వైపు కూడా చూడలేదు. కాలు కదిపి పరామర్శించలేదు. నిందితులను పట్టుకోవడానికి ఏ ప్రయత్నమూ చేయలేదు. రాష్ట్రాన్ని దోచుకోవడానికి, దాచుకోవడానికే సమయం అంతా వెచ్చించాడు. పదవి పోయిన తర్వాత ఇప్పుడు పరామర్శలకు బయలుదేరడానికి సిగ్గుండాలి' అని హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. మంగళవారం ఆమె ఇక్కడ టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర సంస్థల నివేదిక ప్రకారం జగన్ హయాంలో రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల మీద జరిగిన ఘోరాలపై 2.04 లక్షల కేసులు నమోదయ్యాయని.. వాటిలో ఒక్కదానిపై నా ఆయన మాట్లాడలేదని.. ఏనాడూ సమీక్షలు జరపలేదని తెలిపారు. 21 రోజుల్లో శిక్షలు అంటూ చట్టబద్ధత లేని దిశ చట్టం గురించి పనికిమాలిన ఉపన్యాసాలు ఇచ్చారని దుయ్యబట్టారు.



# సీఎం సహాయనిధికి రూ.18.69 కోట్లు

### డిప్యూటీ సీఎం భట్టికి చెక్కును అందిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

హైదరాబాద్, అక్టోబరు 22 : వరద బాధితుల సహాయార్థం రూ.18.69 కోట్ల సహాయాన్ని విద్యుత్ ఉద్యోగులు ప్రభుత్వానికి అందించారు. సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మంగళవారం కలిసి రాష్ట్రవ్యాప్తంగా నాలుగు విద్యుత్ సంస్థల్లో ఉన్న 70 వేలమంది ఉద్యోగులకు చెందిన ఒక రోజు మూలవేతనం రూ.18.69 కోట్లను చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి, ట్రాన్స్‌కో/జెన్‌కో సీఎండీ సందీపకుమార్ సుల్తానియా, దక్షిణ డిస్కమ్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, ట్రాన్స్‌కో జేఎండీ చెరుకూరి శ్రీనివాసరావు, విద్యుత్ సంఘాల ప్రతినిధులు సాయిబాబు, శ్రీధర్, శివాజీ, రత్నాకర్‌రావు, సచ్చిదానందం తదితరులు ఉన్నారు.

# కుల, మత రహిత కాలమ్ ఉండాల్సిందే

### 2017లో దాఖలైన పిల్‌లో విచారణ ముగించిన హైకోర్టు ధర్మాసనం

హైదరాబాద్: ప్రభుత్వ సర్టిఫికెట్లు, పాఠశాలలో చేరే ముందు సమర్పించే దరఖాస్తులో కుల, మత రహిత కాలమ్ ఉండాల్సిందేనని సర్కార్‌ను హైకోర్టు ఆదేశించింది. కులం, మతం వద్దనే హక్కు ప్రజలకు ఉందని అభిప్రాయపడింది. కుల, మత విభాగాలను దరఖాస్తులో నింపనంత మాత్రాన అవి తిరస్కరణకు గురికావని పాఠశాల విద్యాశాఖ సమర్పించిన కౌంటర్ అఫిడవిట్‌ను పరిశీలనలోకి తీసుకుంటున్నామని స్పష్టం చేసింది. 2010, 2021లోనూ రిట్ పిటిషన్లు దాఖలు చేసి కోర్టును ఆశ్రయించిన పిటిషనర్లు ఇప్పటికే ఉపశమన ఆదేశాలు పొందారని పేర్కొంది. బాధిత వ్యక్తులు అవసరమైతే తదుపరి నష్టపరిహారాన్ని కోరే హక్కు కలిగి ఉంటారని వ్యాఖ్యానించింది. పాఠశాల విద్యాశాఖ స్పష్టమైన వైఖరితో తదుపరి చర్యలు అనవసరమని పేర్కొంటూ పిల్‌లో విచారణ ముగిస్తున్నామని చెప్పింది. జనన ధ్రువపత్రం నుంచి మరణ ధ్రువపత్రం వరకు అన్నింటిలో 'కులం, మతం లేదు' అనే స్టేటస్ కోరుకునే వారిని గుర్తించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం నుంచి స్పందన లేదంటూ డీవీ రామకృష్ణారావు, ఎస్ క్లారెన్స్ కృపాళిని తదితరులు 2017లో హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఇలాంటి పిటిషన్లు గతంలో దాఖలయ్యాయని, కులం, మతాన్ని పేర్కొనడం, వదులుకోవడంపై స్వేచ్ఛ ఉందని పాఠశాల విద్య డైరెక్టర్ అండ్ కమిషనర్ తరఫున దాఖలు చేసిన కౌంటర్‌లో పేర్కొన్నారని చెప్పింది. మతం, కులం వివరాలు పేర్కొననంత మాత్రాన పిల్లలకు పాఠశాలల్లో ప్రవేశం నిరాకరించబడదని స్పష్టం చేసింది. దీంతో విచారణ ముగిస్తున్నట్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# అవమానాలు చాలు.. ఇకనైనా బతకనివ్వండి

ప్రశ్నార్థకంగా మారింది. ఎన్నో అవమానాలు తట్టుకుంటున్నాం. ఇక ఓపిక లేదు. బీఆర్ఎస్ దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని, తట్టుకొని నిలబడితే.. ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇబ్బందికరంగా మారింది. పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించడంతో ఈరోజు జగిత్యాలలో ఎలాంటి పరిస్థితులున్నాయో ఈ ఘటన ద్వారా తెలుస్తుంది. మానసిక అవమానాలకు గురయ్యాం. అది చాలదన్నట్టు భౌతికదాడులకు తెగబడుతున్నారు'అంటూ జీవన్‌రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.

**కాంగ్రెస్ ప్రభుత్వమా? బీఆర్ఎస్ ప్రభుత్వమా?**

ఇప్పుడు తాము కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నామో.. లేక బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నామో అర్థం కావడం లేదని జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీలకు నైతిక విలువ లు ఉండాలని సూచించారు. గతంలో కేసీఆర్ ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయాలని చూ సి ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారని, ఆయన పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు.

**మా స్థానం ప్రశ్నార్థకం**

కాంగ్రెస్ పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్నామని, భౌతిక దాడులు చేస్తున్నారని, నాటి టీఆర్ఎస్.. ఈనాటి కాంగ్రెస్ ముసుగులో ఉందని జీవన్‌రెడ్డి అన్నారు. మానసిక వేదనకు గురవుతున్నామని, కార్యకర్తలు కూడా నిరాశలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.





## కోతులగుట్ట గ్రామంలో కొమరం భీం విగ్రహం వద్ద 123 వ జయంతిని ఘనంగా నిర్వహించారు

జనసముద్రం న్యూస్ కూనవరం అక్టోబర్ 22:

స్వాతంత్ర్య సమర యోధులు, ఆదివాసీ హక్కుల పోరాట యోధులు, ఆదివాసి ముద్దు బిడ్డా, ఆదివాసీల తరుపున జల్, జంగిల్, జమీన్ కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన వీరుడు కొమరం భీం 123 వ జయంతిని ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించండ జరిగింది, అనంతరం నాయకులు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతాలలో ఆదివాసి హక్కులను చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు వైఖరి సక్రమంగా లేదు, కాపాడాల్సిన బాధ్యత ఉండి కూడా నిమ్మకు నీరెత్తనట్టు ఉంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు, ఎవరో చెస్తారు అని ఎదురు చూడటం కన్నా మనకు రాజ్యాంగ బద్దంగా రావాల్సిన మన హక్కులు చట్టాల కోసం మనమే పోరాటం చేయాలని పిలుపునీచ్చారు, ఇప్పటికే ఏజెన్సీ లో ఉన్న ఖనిజ వనరులు, వ్యాపారం ,మొత్తం దోపిడీకి గురవుతున్నాది మనం ఇంకా అలాగే చూస్తు ఉంటే అన్ని రకాలుగా దోపిడీకి నష్టపోతము ఇకనైనా మన మేధావులు,ఉద్యోగులు అందరు ఐక్యమై ఉద్యమాలు చేయకపోతే భవిష్యత్ లో మన జాతి అంతరించి పోతుంది అని అన్నారు. రాజకీయ పార్టీ లలో ఉన్న నాయకులు కూడా మన హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకలలో కొమరం భీమ్ విగ్రహ దాత సున్నం. వేంకటేశ్వర రావు, ఆదివాసి జె ఏ సి రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్, ఏ ఏస్ పి జిల్లా అధ్యక్షులు సోడి. ముత్తయ్య, ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్ట.జోగారావు, ఆదివాసి అడ్వకేట్ మడివి రవి తేజ, వి ఆర్ ఓ, ఎం వినయ్ కుమార్, బెతి. ముత్తయ్య, ఎం. చంటి, కె. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## నేడు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

### -ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,



మడకశిర ఇన్చార్జ్ జన సముద్రం న్యూస్ అక్టోబర్ 22, మడకశిర శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి బుధవారం నాడు అగళి మండలంలో పర్యటిస్తారని, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథి గా హాజర వుతారని అగళి మండల టీడీపీ అధ్యక్షుడు కుమార స్వామి మరియు జడ్పిటిసి ఉమేష్ తెలిపారు. కార్యక్ర మాల్లో భాగంగా ఉదయం 10:30 గంటలకు రామనపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు., 11: 30 గంటలకు కసాపురం గ్రామం, అనంతరం 12 గంటలకు అగళి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తారని, మధ్యాహ్నం 1 గంటకు ఇరిగేపల్లి గ్రామం 2 గంటలకు నరసంబూది, 3 గంటలకు మధుడి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తారని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, టీడీపీ అనుబంధ సంఘం నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు .

## డా. టి. పార్థసారథి కి సాహితీ రత్న బిరుదు ప్రదానం

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 22,



ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక ,సామాజిక సేవా, కళా రంగ సంస్థ.. శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, శ్రీ శ్రీ కళా వేదిక ఏలూరు జిల్లా గౌరవ అధ్యక్షులు,రిటైర్డ్ గిరిజన సంక్షేమ విద్యాశాఖాధికారి, డాక్టర్ తేలి.పార్థసారథి కి గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ వారు సాహితీ రత్న బిరుదు ప్రదానం చేసి పురస్కారం అందించారు. బుద్దాల రామారావు అసోసియేషన్ వారు వీరి సాహితీ, కళారంగ సేవలను గుర్తించి "కళాసేవ ." పురస్కారం అందించారు. పార్థసారథి గారు ఉపాద్యాయులుగా, గిరిజన సంక్షేమ శాఖ, పశ్చిమగోదావరి జిల్లా ,విద్యాశాఖాధికారి గా ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారు. అలాగే సాహితీ రంగంలో,కళా రంగాల్లో శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ సంస్థలో ప్రధాన కార్యదర్శి గా అత్యున్నత సేవలు అందిస్తున్నారు. రామాయణం,భారతం, భాగవతం, దశావతారాలు, ఆధునిక కవులు సాహిత్య పోకడలు అనేక గ్రంథాలు వెలువరించారు. సాహితీ రంగంలో యువతను ప్రోత్సహిస్తూ అనేక సాహితీ సదస్సులు సమావేశాలు శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో నిర్వహించారు. వీరి సేవలను గుర్తించి తాడేపల్లిగూడెం లో శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో జరిగిన జాతీయ తెలుగు సాహితీ కళాజాతర 24 గంటలు ప్రపంచ రికార్డు నిరవదిక కార్యక్రమంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాసరావు, డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, బి.వి.ఆర్. కళా పరిషత్ చైర్మన్ బుద్దాల రామారావు చేతులు మీదుగా ఈ పురస్కారాలు అందుకున్నారు. డా. పార్థసారథి గారికి "సాహితీ రత్న "బిరుదు", కళాసేవ" పురస్కారం రావడం వల్ల సాహితీ మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు అభిమానులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. పార్థసారథి గారు పురస్కారం అందించిన ఎమ్మెల్యే గారికి, చైర్మన్ గారికి బుద్దాల రామారావు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని విషయాల్లోనూ ప్రోత్సహిస్తున్న శ్రీ కళావేదిక చైర్మన్ గౌరవ కత్తిమండ ప్రతాప్ గారికి కన్వీన ర్ శ్రీమతి కొల్లి రమావతి మరియు శ్రీ శ్రీ కళావేదిక సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రశాంతతకు కేరాఫ్ అడ్రస్ గా మారిన మాచర్ల నియోజకవర్గం

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి, అక్టోబర్ 22.



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం నాడు అల్లర్లతో, అలజడులతో, అరాచకాలతో, అనునిత్యం ఏదో ఒక సమస్యతో మాచర్ల ఒక ఛంబల్ లోయగా ఉండేది. అదే నేడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి మాచర్ల నియోజకవర్గం లోని ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొంది. అలాగే మాచర్ల అభివృద్ధికి చిరునామాగా మారింది. రౌడీ మూకలను, గుండాలను మాచర్ల నుండి పారద్రోలి అసాంఘిక శక్తులకు తావు లేకుండా చేశారు. బ్రహ్మారెడ్డి అలాగే టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసిపి నాయకుల పై మరియు కార్యకర్తల పై ప్రతీకార చర్యలకు పాల్పడతారని మాచర్ల నియోజకవర్గంలోని ప్రజలందరూ అనుకున్నారు. కానీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎంతగానో సముదాయించి తన లక్ష్యం, ప్రజా శ్రేయస్సు మాచర్ల నియోజకవర్గ అభివృద్ధేనని, నియోజకవర్గంలోని ప్రజలందరినీ చైతన్యవంతులుగా మార్చడమే తన ముందున్న లక్ష్యం అని, తమ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇది ఒక కర్తవ్యం అని పదేపదే గుర్తు చేస్తూ వారి అడుగులు అభివృద్ధి వైపు నడవాలని తెలియజేస్తూ పార్టీ నాయకులను, కార్యకర్తలను పలు అభివృద్ధి పనుల్లో ముందుకు నడిపిస్తూ పార్టీ అధిష్టానం మేరకు ఎప్పటికప్పుడు నియోజకవర్గ పరిస్థితులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి తెలియజేస్తూ ముందుకు కొనసాగుతున్నారు. బ్రహ్మారెడ్డి అదే ఆయన ఆలోచనలు వేరే అయితే బ్రహ్మారెడ్డి కనుసైగతో మాచర్ల నియోజకవర్గమంతా రావణ కాష్టంగా మారేది. ఆయన ఆలోచన, ఆయన ఆశయం మాచర్ల నియోజకవర్గ ప్రజలను తన శాయశక్తుల కృషిచేసి అభివృద్ధిలో ముందుండాలని అనుక్షణం పరితపిస్తున్న మహోన్నత వ్యక్తి కాబట్టే ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పారు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి.

# రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్తబి

### యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలోలి జనసేన పార్టీలో చేరిన వైసిపి సర్పంచ్



రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయము - జనసముద్రం దినపత్రిక అక్టోబర్, 22 ప్రస్తుత వైసిపి ఊటుకూరు సర్పంచ్ పల్లెపాగు ఈశ్వరయ్య , వైసిపి నాయకులు కొమ్మినేని సుబ్బరాయుడు మరియు పంచాయితీ గ్రామాల ప్రజలు యువత అందరూ 50 కుటుంబాలవారు జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు గారి సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.లి జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పంచాయతీరాజ్ శాఖ మంత్రి కావడం పంచాయతీలను అభివృద్ధి భాటలో నడిపించేతీరు నచ్చి అదే విధంగా రాజంపేటలో యల్లటూరు శ్రీనివాస రాజు గారి నాయకత్వంలో జనసేన పార్టీ భలపడడం నాకు నచ్చి జనసేన పార్టీ లో చేరుతున్నానని సర్పంచ్ ఈశ్వరయ్య తెలిపారు.ఊటుకూరు పంచాయతీని ఆదర్శవంతమైన పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని జనసేన పార్టీ భలోపేతం కోసం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు యల్లటూరు శ్రీనివాస రాజు గారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు , జనసైనికులు , ఎన్డీఏ కూటమి నాయకులు మరియు ముఖ్యనాయకులు కొమ్మినేని శేఖర్, పూల శ్రీనివాసులు, పూల మల్లికార్జున, పూల భాస్కర్, జాజాల శ్రీనివాసులు, ఉద్దండపు జగదీష్, కట్టా శివ, లక్ష్మణ్, రవి, అనిల్, పురుషోత్తం, జంగయ్య, వెంకటయ్య, శివశంకర్, సుబ్రహ్మణ్యం, సుబ్బ నరసయ్య, ప్రసాదు, సుబ్బరాయుడు, జంగయ్య, రవి, శంకరయ్య, శివయ్య పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా చెలరేగుతున్న.. గెంజయ్ తాగుడు ముఠాలు.

### తాగిన మత్తులో ఆడపిల్లలకు ఫోన్లు చేయడం..!! లేదా వాహనాలను పగలగొట్టడం.

### అయ్యా పోలీస్ వారు..?? ఈ గంజాయి, మత్తుపదార్థాలని,స్మగ్లింగ్ ని, ఎప్పటికీ నియంత్రిస్తారు..? ప్రశ్నిస్తున్న "విద్యార్థుల తల్లిదండ్రులు"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 22 జనసముద్రం న్యూస్



అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణము నందు రంగనాయకిలపేట వీధిలో నలుగురు పోకిరి ఎదవలు "గంజాయి మత్తులో" ఒక ముస్లిం అమ్మాయిని బయటికి రావాలి అని... రాణి ఎడల నీ స్కూటీని పగలగొడతాము అంటూ ఫోన్లో బెదిరించడం జరిగినది.. ఆ అమ్మాయి రాను అని చెప్పడంతో ముగ్గురు ముస్లిం పోకిరి ఎదవలు మరియు పండ్ల వ్యాపారం చేసే ఒకడు గుత్తా వాళ్ళ అబ్బాయి... నలుగురు కలిసి ఆ అమ్మాయి స్కూటీని హెడ్లైట్లు సైడ్ బంపర్ బండిని పగలగొట్టి.. బండిని డామేజ్ చేయడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆ పోకిరి ఎదవలు మీద పోలీస్ కంప్లైంట్ ఇవ్వడానికి పోలీస్ స్టేషన్కు రావడం జరిగినది. ఈ విషయాన్ని విలేకరులకు వివరిస్తూ వారు చెప్పడం జరిగినది. దయచేసి ఇటువంటి "గంజాయి ముఠా ఆకుతాయిలు" కోడూరు పట్టణంలో చాలాచోట్ల ఉన్నారని.. వీరిని పోలీస్ వారు కంట్రోల్లో పెట్టకపోతే చాలా దారుణాలుకు వడి కడతారని రైల్వేకోడూరు ప్రజలు చెప్పుకొస్తున్నారు.. ఇటువంటి పోకిరి వాళ్ళ మీద పోలీస్ వారు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం..??




## దోచుకోవడం, దాచుకోవడం తప్ప విద్యార్థుల ఫీజులు చెల్లించడం తెలియదా?

### రాజశేఖరరెడ్డి కొడుకువై ఉండి.

### 3,500 కోట్ల ఫీజు బకాయిలా?: షర్మిల.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 23 జన సముద్రం న్యూస్

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.3,500 కోట్ల బకాయి పెండింగ్లో పెట్టేందుకు సిగ్గులేదా..అని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిలదీశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మానసపుత్రిక అని ఎక్స్ వేదికగా సోమవారం ఆమె స్పష్టం చేశారు. ఆ నాడు వైయస్సార్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అద్భుతంగా అమలు చేశారని చెప్పుకొచ్చారు, కానీ ఆయన సొంత కొడుకై ఉండి జగన్ తన పరిపాలన హయాంలో ఈ పథకాన్ని నీరుగార్చారని అసహనం వ్యక్తం చేశారు... ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూటమి ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏ గవర్నమెంట్ వచ్చినా విద్యార్థుల యొక్క జీవితాలతో ఆడుకోకూడదని కాంగ్రెస్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చెప్పుకొచ్చారు



## దొనకొండ మండలంలో రీ సర్వే కార్యక్రమం ప్రారంభించారు

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి దొనకొండ మండలంలోని అనంతరంగ్రామంలో రి సర్వే కార్యక్రమం ప్రారంభించారు. రీ సర్వేలో భాగంగా మొత్తం 32 అర్జీలు రాగా తాసిల్దార్ బి రమాదేవి త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మార్వో తెలియజేశారు



## ఘోర రోడ్డు ప్రమాదం.. స్పాట్ లో నలుగురు మృతి.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఆగస్టు 22 జన సముద్రం న్యూస్ కడప చిత్తూరు హైవేలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కలగడ సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో సీఎంఆర్ ట్రావెల్ బస్సు - ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణికులు స్పాట్‌లోనే మృతి చెందగా.. మరో ఇద్దరు ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మృతుల యొక్క పూర్తి వివరాలపై ఆరా తీస్తున్నారు.





## మురుగునీటీ సమస్యను పరిష్కరించాలని కోరిన జనసైనికులు

### పెరుక్కుపోయిన ప్లాస్టిక్ ను తీసివేయాలని కోరారు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22 ( పామిడి )

స్థానిక పామిడి మండలంలో ఉన్నటువంటి తహసీల్దార్ కార్యాలయం కి నూతనంగా వచ్చిన ఎంపీడీఓ తేజోష్ణ, ని జనసైనికులు మర్యాదపూర్వకంగా కలిసి, పామిడి పట్టణంలో అన్ని కాలనీలలో మురుగునీటీ లో కాలువ లో పేరుకుపోయిన ప్లాస్టిక్ ని నియంత్రించాలని దుర్గమ్మ కాలనీ మరియు మాల వీధి లో ఉన్న గంగిరెడ్డి కాలువలో ఎక్కువ పేరుకుపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు రోడ్లు, డ్రైనేజీ కాలువ లలో ఉన్నటువంటి చెత్తను తీయించే విధంగా వివిధ సమస్యలపై ఎంపీడీవో తో చర్చించడం జరిగినది, తక్షణమే చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ సీనియర్, కార్యకర్తలు,నక్కల రామాంజనేయులు, సూర్యనారాయణ, వడ్డే రాము, వీర ప్రతాప్, నాగేంద్ర, రాజు, నాగరాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## బలహీన వర్గాల పై దాడి ముగ్గురికి తీవ్ర గాయాలు



ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు రెవెన్యూ గ్రామపంచాయతీ పి .కమ్మ పల్లె సమీపంలో ఉన్న హరిజనవాడ గ్రామస్తులు వారికి సంబంధించిన పొలములో వ్యవసాయం చేసుకొనుటకు పొలములో పని చేసుకుంటుండగా మాది అధికార పార్టీ మీరు భూములు వదిలి వెళ్లాలి లేదంటే ప్రాణాలు తీస్తామంటూ మారణాయుధాలతో ఒక్కసారిగా వారి మీద పడి తీవ్ర గాయాలు పాలు చేసిన దళితులకు బడుగు బలహీనవర్గ వాళ్లకు చెందిన వారికి న్యాయం చేయాలని ఓబులవారిపల్లి మండల పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు 1. కస్తూరి. వెంకటేశ్వర్లు నాయుడు. మరియు వారి అనుచర వర్గానికి చెందిన ఐదుగురు మీద పోలీస్ కేసు నమోదు అయినట్లు మండల పోలీస్ అధికారుల ద్వారా తెలుసుకున్నట్లు సమాచారం



## మండిపల్లి కుటుంబ వీరాబిమాని టీడిపియువ కార్యకర్త లోకేష్ యాదవ్ నీ పరామర్శించిన టీడీపీ యువ నాయకులు శ్రీ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి

సంబేపల్లి -జనసముద్రం దినపత్రిక అక్టోబర్,22

సంబేపల్లె మండలం మోటకట్ల గ్రామం జానంవాండ్ల పల్లేకు చెందిన మండిపల్లి కుటుంబ వీరాబిమాని మరియు టీడీపీ కార్యకర్త లోకేష్ యాదవ్ ఇటీవల అనారోగ్యానికి గురై తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ నందు చికిత్సపొంది ఇటీవల డిశ్చార్జి అయిన సంధర్భంగా రాయచోటి నియోజక వర్గ టీడీపీ యువ నాయకులు శ్రీ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారు మంగళవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు వారు ఈ సంధర్భంగా మాట్లడుతూ ఎప్పుడు ఏమి అవసరం వచ్చిన మేము అండగా ఉంటాం అని ధైర్యంగా ఉండాలి అని వారు భరోసా ఇచ్చారు గతంలో కూడా మెరుగైన వైద్యం కోసం మంత్రిగారు స్విమ్స్ హాస్పిటల్ మేనేజ్మెంట్ తో మాట్లాడడం జరిగిందన్నారు .

## మద్యం షాప్ ఏర్పాటు పై నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

జనసముద్రం న్యూస్, అల్లిపురం,విశాఖపట్నం,అక్టోబర్22 రోజు చావుల మదుము వద్ద భూపేస్ నగర్ వద్ద ఐద్వా అధ్యక్షులు పద్మ ఆధ్వర్యంలో 4వ రోజు నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి ఈ సందర్భంగా ఐద్వా నాయకులు సత్యవతి మాట్లాడుతూ ఇప్పటికే మహిళలకు రక్షణ లేదనీ ఈ ప్రాంతంలో చాలా యెక్కువ మద్యం షాపులు ఉన్నాయి మద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వనరుగా పరిగణించి మద్యం షాపులు ప్రజల ఇబ్బందులను పట్టించుకోక పెంచడం అన్యాయమన్నారు. పద్మ గారు మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని జనావాసంలో మద్యం దుకాణాలు తీయాలని డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు హుస్సేన్బి మాట్లాడుతూ 3 మాసాల క్రితమే వారి మామయ్య జీతం తీసుకుంటూ వస్తుంటే కొందరు తాగుబోతులు పళ్లు ఊడగొట్టి డబ్బులు లాక్కున్నారని పోలీసు స్టేషన్ లో కేసు నమోదు ఐనప్పటికి ఇంకా చర్య తీసుకోలేదు అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం క్రిస్టియన్ మైనార్టీలు దళితులు బిసి లకు ఇబ్బంది పడుతున్నారుని స్థానికులు అలాగే మద్యం లేకుండా పతకాలు రావని రాజకీయ నాయకులు చెప్పడం స్థానిక నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యూ నాయకులు ఎమ్.సుబ్బారావు చంద్రమౌళి ఐద్వా నాయకులు వరలక్ష్మి ఇంకా చాలా మంది మహిళలు పిల్లలు పాల్గొన్నారు.



## గ్రామాలలో “పొలం పిలుస్తుంది” కార్యక్రమం

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22 ( పామిడి రూరల్ )పామిడి మండలం పరిధిలోనీ అనుంపల్లి, మరియు ఖాదర్ పేట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని డి. లీనా వసుంధర ముందుగా రైతులతో సభ నిర్వహించి, పంట సాగు కోత వివరాలు రైతులకు చదివి వినిపించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల పంటలకు నష్టం ఏమైనా,జరిగినదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం,ఈ కార్యక్రమంలో ఏడిఓ అర్చన,వసుంధర , ఏడిఓ శ్రీనివాసులు, ఈ కార్యక్రమం టీడీపీ సీనియర్ నాయకులు పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జీవో 29 రద్దు చేయాల్సిందే

## బీసీ, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు అన్యాయం

### ఓసి లకు లబ్ధి చేకూర్చేదే ఈ జీవో 29 ఉద్దేశం

ఖానాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 22, ( జనసముద్రం న్యూస్):-:గ్రూప్ 1 నోటిఫికేషన్ లో జీవో నెంబర్ 29 ప్రకారం ఓసి లు మాత్రమే జనరల్ కేటగిరీ లో ఎలిజిబుల్ అవుతారు. తద్వారా జనరల్ కోటాలో 40 శాతం పోస్టు ఇ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ లోని 10 శాతం పోస్టులు, మొత్తం 50 శాతం పోస్టు 7శాతం కూడా లేని ఒసి వర్గాలకు వచ్చేలా జానా రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో జీవో తీసిన, టిజిపిఎస్సి చైర్మన్ మహేందర్ రెడ్డి ఈ రెడ్డిలు అందరు కలిసి తమ వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం జీవో 29 తీసుకొచ్చి, బిడ్డల భవిషత్తు మీద కొడుతున్నారు. ఇంత ఓపెన్ గా అన్యాయం జరుగుతుంటే ఒక్క బిసి, ఎస్సి, ఎస్టీ వర్గాలు ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తప్ప ఎవరు మాట్లాడడం లేదు. కనీసం స్పందించడం లేదు, వాళ్ళ పదవుల కోసం ఓట్లతో గెలిచి అన్యాయం జరుగుతుందనీ తెలిసినా కూడా, ప్రయోజనాల కోసం మాట్లాడలేని వాళ్ళు రెడ్డిల బానిసలు, ఇప్పటికైనా బీసీ, ఎస్సి, ఎస్టీ ప్రజలు మేల్కొనక పోతే, పిల్లలను బిచ్చగాళ్లుగా చూడవలసిందే. ఈ జీవో ను రద్దు చేసి గ్రూప్ 1 ఎగ్జామ్ మొత్తం రద్దు చేసి జనరల్ కోటాలో అందరికి అవకాశాలు కలిపించే విదంగా కొత్త జీవో తీయాలి. ఈ విషయాన్ని ట్విట్టర్ ఎక్స్ అకౌంట్ లలో రాహుల్ గాంధీకి కాంగ్రెస్ నాయకులకు టాగ్ చేసి జోడో యాత్ర ఉద్దేశం ఇదేనా తెలంగాణలో అని ప్రశ్నించండి.

# మద్యం షాప్ ఏర్పాటు పై నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

జనసముద్రం న్యూస్, అల్లిపురం,విశాఖపట్నం,అక్టోబర్22 రోజు చావుల మదుము వద్ద భూపేస్ నగర్ వద్ద ఐద్వా అధ్యక్షులు పద్మ ఆధ్వర్యంలో 4వ రోజు నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి ఈ సందర్భంగా ఐద్వా నాయకులు సత్యవతి మాట్లాడుతూ ఇప్పటికే మహిళలకు రక్షణ లేదనీ ఈ ప్రాంతంలో చాలా యెక్కువ మద్యం షాపులు ఉన్నాయి మద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వనరుగా పరిగణించి మద్యం షాపులు ప్రజల ఇబ్బందులను పట్టించుకోక పెంచడం అన్యాయమన్నారు. పద్మ గారు మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని జనావాసంలో మద్యం దుకాణాలు తీయాలని డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు హుస్సేన్బి మాట్లాడుతూ 3 మాసాల క్రితమే వారి మామయ్య జీతం తీసుకుంటూ వస్తుంటే కొందరు తాగుబోతులు పళ్లు ఊడగొట్టి డబ్బులు లాక్కున్నారని పోలీసు స్టేషన్ లో కేసు నమోదు ఐనప్పటికి ఇంకా చర్య తీసుకోలేదు అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం క్రిస్టియన్ మైనార్టీలు దళితులు బిసి లకు ఇబ్బంది పడుతున్నారుని స్థానికులు అలాగే మద్యం లేకుండా పతకాలు రావని రాజకీయ నాయకులు చెప్పడం స్థానిక నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యూ నాయకులు ఎమ్.సుబ్బారావు చంద్రమౌళి ఐద్వా నాయకులు వరలక్ష్మి ఇంకా చాలా మంది మహిళలు పిల్లలు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి డిండి చేయూత టీం ఆర్థిక సాయం

జనసముద్రం అక్టోబర్ 22: డిండి :- నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో “డిండి యువత చేయూత” అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో 21 మందితో టీం ఏర్పాటు చేసి గత కొంతకాలంగా మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తు న్నారు. మండల కేంద్రానికి చెందిన హమీద్ మంగళవారం మరణించడం జరిగింది. ఈ సందర్భంగా చేయూత టీం సభ్యులైనటువంటి పున్న దినేష్,బాదమోని శ్రీనివాస్ గౌడ్,ఏ.టి కృష్ణ,జబ్బు శ్రీశైలం,నూకం వెంకటేష్ పున్న లక్ష్మణ్,గుర్రం రాకేష్,అబ్దుల్ ఖయ్యుమ్,కొంపల్లి వేణుగోపాల్,కొత్ర మధు,దుబ్బ రవి,గుర్రం శేఖర్ మునగపాటి శ్రీను,బికుమాండ్ల రంగయ్య, నూకం అంజనేయులు,బొల్లే శైలెష్,పులిగిల్ల శ్రీపతి రావు,ముమ్మడి రమేష్,సింగజోగి శివశంకర్ (కరెంట్),మాడిసెట్టి సత్యం( ఎస్సై),మాధవ్ గౌడ్ ల ఆర్థిక సహకారంతో టీం సభ్యులు హమీద్ కుటుంబ సభ్యులకు మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు.



# టిఆర్ఎస్ పార్టీ ని ఫ్యామిలీ పార్టీ గా చేసి ప్రజాధనాన్ని స్వాహా చేసిన కెసిఆర్.

**తెలంగాణ ఆస్తులను స్వాహా చేసిన కెసిఆర్,కెటిఆర్**

**లక్షల కోట్ల రూపాయలకు నేడు వడ్డీలు కట్టలేని స్థితిలోకి తీసుకువచ్చిన కెసిఆర్ పాలన.**



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్22: తెలంగాణ రాష్ట్రము దశాబ్ద కాలంలో టీఆర్ఎస్ పార్టీ కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావు కవిత వీరు తెలంగాణ రాష్ట్ర ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ స్వాహా చేసిన రాష్ట్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలకు నేడు వడ్డీలు కట్టలేని స్థితిలో ఉంది కెసిఆర్,హరీష్ రావు కేటీఆర్ గతంలో మూసి ప్రక్షాళన చేస్తామని నిధులు దుర్వినియోగం చేసి సహా చేసిన గనులు మీరు అలాగే మూసి ప్రక్షాళన పేరుతో ఇచ్చట చెప్పుకో దగ్గ టవర్ నిర్మాణం చేసి సింగపూర్ ను మరిపించేలా టవర్ నిర్మాణం చేస్తా అని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి నిధులు సహా చేసిన మీరు మీ దుశ్చర్యలు ప్రజలు మర్చిపోలేరు.నేడు తెలంగాణ ప్రజల సంక్షేమం కొరకు పెద్దపీట వేసే పనిలోచేస్తూ ఉంది.మూసి నది విషపూరితమైన రసాయనాలతోని దుర్వాసనతోనే అన్ని రకాల రోగాలకు నిలయముగా ఉన్న తరుణంలో దీనిని ప్రక్షాళన అభివృద్ధిలో భాగంగా చూడటానికి సుందరంగా ప్రజల జీవనానికి ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా తీర్చడంలో భాగంగానే అందరికీ ఆరోగ్యాన్ని పెంచే విధంగా కొరియా దేశంలో చేసినటువంటి అభివృద్ధిని చూసి ఆ విధానాన్ని మన దగ్గర అమలు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర రావణ శాఖ మినిస్టర్ తెలంగాణ రాష్ట్ర సలహాదారు వేమ నరేందర్ రెడ్డి ప్రభుత్వ అధికారులు జర్నలిస్టులు వారి వారి సూచనలు సలహాలతో సమావేశపూర్వకంగా పనులు వేగవంతం చేస్తుంటే ప్రజలను రెచ్చగొడుతూ చేసే పనులను చట్టరీత్యా తీసుకుపోయే చర్యలకు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు బాధ్యత వహించాలి హెచ్చరిస్తున్నాం.అధికారం కోల్పోయిన నిస్పృహ నిస్సహాయత స్థితిలో ఏమి చేస్తున్నారో తెలియని స్థితిలో మీరున్నారు మీ సత్ప్రవర్తనను మార్చుకొని ప్రజా సంక్షేమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటూ మీ దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.. .మీ శ్రేయోభిలాషి.శనిగరపు వెంకటేష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు స్వరూప జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.



## సైదాపూర్ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్స్ ఎన్నిక.

### అధ్యక్షులుగా చందా రమేష్ ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్22: సైదాపూర్ మండల ఫోటో %ఊ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్స్ అధ్యక్షులు గుళ్ళ శ్రీకాంత్ అధ్యక్షతన నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇందులో అధ్యక్షులు చందా రమేష్,అధ్యక్షులుబీతిపిరిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుబీగుంటి హరి కిరణ్, ప్రధాన కార్యదర్శి,అనగోని ప్రణయ్,క్యాషియర్:బొల్లం నాగేంద్రబాబు,ముఖ్య సలహాదారుబీ బొడిగె చంద్ర మొగిలి,సహాయ కార్యదర్శి,తాటిపాముల అనిల్ ,ఆర్గనైజర్బీబొల్లం అభిలాష్ కార్యవర్గ సభ్యులుబీపోతారం రాహుల్,కొరిమి శ్రీను, మండల రమేష్,అనగోని వంశీ,వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# విద్యుత్ అధికారుల పొలం బాట

జనసముద్రం న్యూస్ జైపూర్: జైపూర్ విద్యుత్ శాఖ పరిధిలోని నర్సింగపూర్ గ్రామంలో మంగళవారం రోజున విద్యుత్ శాఖ ఏ డి ఈ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు ఏ డి ఈ మాట్లాడుతూ రైతులు కెపాసిటర్లు బిగించుకోవాలని విద్యుత్ వైర్లు క్రిందికి వేలాడుతూ ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని మోటార్లు ఆన్ ఆఫ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని ఏ డీ ఈ తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు



# ఈడబ్ల్యూఏస్ రిజర్వేషన్ తో బీసీలకు అన్యాయం.

**- జీవో నెంబర్ 29 రద్దు చేయాలి.**

**- బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్.**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22: హుజూరాబాద్ :ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్తో అడుగడుగున బీసీలకు అన్యాయాలు జరుగుతున్నాయని, అగ్రకులాల జనాభా లెక్కలు లేనప్పుడు, అగ్రకులాల్లో ఉన్న పేదలను ఏ విధంగా గుర్తిస్తారని ఐదు శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10% రిజర్వేషన్లు కట్టబెట్టడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని తెలంగాణలో జరుగుతున్న ప్రతి రిక్రూమెంట్ లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రోజు హుజూరాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జక్కని సంజయ్ మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలని, రాష్ట్రంలో అన్యాయంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 29 రద్దు చేయాలని గ్రూప్ వన్ నియామకాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని అన్నారు, బీసీ లు మునుపటిలా లేరని సంపూర్ణ చైతన్యంతో ఐక్యమత్యంతో పోరాటాలు చేస్తామని బీసీ లకు అన్యాయాలు జరుగుతే ఉపేక్షించేది లేదని అన్నారు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కుమ్మక్కై బీసీలకు నష్టం చేసే కార్యక్రమాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు, వెంటనే ఆ చర్యలు మానుకోవాలని కోరారు. బీసీలు సంఘటిత శక్తి గా పోరాటం చేయాలని పిలిపనిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, నాయకులు పంజాల రేవంత్, కూరపాటి రామచంద్రం, సాగర్, రుతిక్ పాల్గొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ తీన్మార్ మల్లన్న టీం

# కొంగంటి రాజ్ కుమార్ కి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా ఘన సన్మానం

## సన్మానం పట్ల హుజురాబాద్ నియోజకవర్గం మల్లన్న టీం హర్షం



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22: హైదరాబాద్ లో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశం లో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షులు రజినికుమార్ ఆధ్వర్యంలో 33జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి లు, మండల కమిటీలు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశములో ముఖ్య అతిథి గా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరై మాట్లాడుతూ నేను అనేవాన్ని ఎమ్మెల్సీ గా ఇక్కడ నిల్చున్నాను అంటే కేవలం మీరు చేసిన కృషి, మీకు ఏ కష్టం వచ్చిన నేను అండగా ఉంటా నా ఎన్నికలో మీ పాత్ర మరువలేనిది మీకు ఎల్లపుడు రుణపడి ఉంటాను అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలో నియోజకవర్గం ఇంచార్జిలు గా పని చేసినవారికి ఎమ్మెల్సీ మల్లన్న చిరు సన్మానం చేసి వారికీ మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమనికి ఎమ్మెల్సీ ఎన్నికలో పరకాల నియోజకవర్గం ఇంచార్జి గా పని చేసినటువంటి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి కొంగంటి రాజ్ కుమార్ కి మల్లన్న చేతులమీదుగా సన్మానం జరగడం పట్ల హుజురాబాద్ నియోజకవర్గం మల్లన్న టీం హర్షం వ్యక్తం చేసారు.

# ఫీజు బకాయిలు విడుదల చేయాలని యాదాద్రి కలెక్టరేట్ ముట్టడి

**-వేలాది మంది విద్యార్థులతో దద్దరిల్లిన కలెక్టరేట్**

**-పోలీసులకు విద్యార్థులకు తోపులాట రణరంగంగా మారిన కలెక్టరేట్**

**-పల్లగొర్ల మోదీరాందేవ్**




యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి కలెక్టరేట్ ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈబీసీ,మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి రూ.7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి.బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలోయాదాద్రి కలెక్టరేట్ ముట్టడించిన వేలాది మంది విద్యార్థులు రాలిగా వచ్చే తరుణంలో పోలీసులకు విద్యార్థులకు తోపులాటతో కలెక్టరేట్ రణరంగంగా మారింది ముఖ్య నాయకులతో డిప్యూటీ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్లను వెంటనే విడుదల చేయాలి చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి జీవో నెంబర్ 29 ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 ల ఉద్యోగాలను భర్తీ చేయాలి స్కైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కోనడని డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు డబ్బులు ఇవ్వడానికి ఉండవా మూసిల మురికి తీయడానికి రూ.లక్ష50 వేల కోట్లు ఉంటాయి భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి విద్యార్థుల మీద కమిషన్లు రావు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగా రియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి తొక్కింది వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలి ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి.దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి.హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి,స్కాలర్షిప్లు 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి.అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి.కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు.ఈ సమావేశంలో వట్టెం మధు,కరుణాకర్ రెడ్డి,ఎత్తరి చందు,భూక్య బాలాజీ నాయక్,నల్ల గుణవర్ధన్ ,విజ్ఞాన్, జస్వంత్, ఉపేందర్, మనసా, శంకర్, నవీన్ ,వాసు, శిరీష, రమాదేవి ఉషాశ్రీతదితరులు పాల్గొన్నారు,

# మార్పును సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్న మహిళలు 'శక్తి అభియాన్'లో చేరాలి:ఆత్రం సుగుణక్క



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22ఉట్నూర్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన ఈనెల 18,19,20 తేదీల్లో ఢిల్లీలోని జవహర్ భవన్ లో జరిగిన "శక్తి అభియాన్" జాతీయ కార్యవర్గ సమావేశం విజయవంతంగా పూర్తయిందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్,ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి జిల్లా యూనిట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తెలిపారు.ఈమేరకు మంగళవారం ఉట్నూర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.మహిళలకు సాధికారత కల్పించడం,రాజకీయాల్లో వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించడం, సమానత్వం మరియు మార్పు వైపు మార్గం సుగమం చేయడం లక్ష్యంగా భారతీయ యువజన కాంగ్రెస్ నేతృత్వంలోని "శక్తి అభియాన్",ఇందిరా ఫెలోషిప్ పని చేస్తుందని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలను బలోపేతం చేయటం కోసమే ఏడాది క్రితం రాహుల్ గాంధీ "శక్తి అభియాన్" కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే ఢిల్లీలో మూడు రోజులపాటు జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొని దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళలతో ముచ్చటించి పలు సూచనలు చేశారని పేర్కొన్నారు. ఆదివాసి గిరిజన మహిళలను రాజకీయ రంగంలో ప్రోత్సహించడం, వారిని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడంపై తనతో రాహుల్ గాంధీ ప్రత్యేకంగా చర్చించారని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మహిళలను ప్రోత్సహించడానికి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలు వేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే 25 శక్తి అభియాన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రాబోవు రోజుల్లో గ్రామ గ్రామాన కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో త్వరలో శక్తి అభియాన్ దేశస్థాయి సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి రాహుల్ గాంధీ గారికి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.నిజమైన మార్పును సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్న మహిళలు 'శక్తి అభియాన్'లో చేరాలని కోరారు. మహిళలు రాజకీయాల్లో రాణించటానికి ఈ కేంద్రాలు ఒక వరం లాంటివని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు బండారి కవిత,రాజమ్మ, ఆశమ్మ,కమల తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ 1 పరీక్షలను ఎవరు ఆపలేరు.

# ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్

వెల్దండ,అక్టోబరు,22(జనసముద్రం న్యూస్)

ప్రభుత్వం ఉద్యోగల నియామకం చేపడు తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక పోతు న్నాయని, పది సంవత్సరాలలో గ్రూప్ 1 నిర్వహించలేని వారు ఈరోజు కాంగ్రెస్ ప్రభు త్వం నిర్వహి స్తుంటే వారి అక్కస్సు కక్కుతు న్నారని వెల్దండ మండల ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్ అన్నారు. విలేకరుల సమావేశంలో మంగళవారం గ్రూప్ 1 పరీక్ష విషయం గురించి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం విద్యార్థులను వాడుకోవడం వారికి అలవాటు కానీ ఇది ప్రభుత్వం అప్పుడే 40 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని ఈరోజు గ్రూపు 1 స్థాయి ఉద్యో గాలను భర్తీ చేయడం వారు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. విద్యార్థులు నిరుద్యోగులు ప్రతి పక్షాల మాయలో పడకుండా మీరు కష్టపడి చదివి ప్రిలిమ్స్ పాసై ఉన్నా రని, మెయిన్పై దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని మీరు ప్రజా పాలన అన్న విషయం మరవద్దని, కాంగ్రెస్ ఉద్యోగాలు భర్తీ చేసిందని ఈరోజు గ్రూపు 1 స్థాయి ఉద్యోగాలను భర్తీ చేయడం వారు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. విద్యార్థులు నిరుద్యోగులు ప్రతిపక్షాల మాయలో పడకుండా మీరు కష్టపడి చదివి ప్రిలిమ్స్ పాసై ఉన్నారని, మెయిన్పై దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని మీరు దేశాభివృద్ధి లోద ేశాభి వృద్ధిలో భాగం కావాలని కోరుకుంటున్నామని అన్నారు.




# గ్రామపంచాయతీ కార్మికులకు

# ఐ డి కార్డ్స్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి సిఐటియు

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:-గ్రామపంచాయతీ కార్మికులకు ఐడికార్డ్స్ ఇన్సూరెన్స్ కల్పించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిఐటియు జిల్లా అధ్యక్షులు పైల్ల గణపతి రెడ్డి పాండులు అన్నారు. మంగళవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరిలోని సుందరయ్య భవన్ లో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి ప్రమోషన్లు కల్పిస్తానని సంవత్సరం కావస్తున్న అమలు చేయకపోగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఎదనెలతెరబడిగా వేతనాలు చెల్లించకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నదని గ్రామపంచాయతీ కార్మికులను వయసు పేరుతో మల్టీ పర్పస్ విధానం పేరుతో అనేకమంది కార్మికులను తొలగించడానికి చూస్తున్నదని వయసు అయిపోయిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని వారి కుటుంబం నుండి ఒకరికి ఉద్యోగ సదుపాయం కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షలు ప్రమోషన్లు కల్పించాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో వర్కర్స్ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్ నాయకులు యాదగిరి,ఐలయ్య,రాము,సిలివేరి రమేష్, ఎల్లయ్య, ఎల్లమ్మ, పుష్ప,హేమలత,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.







# పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో

# ఘణంగా గోలి పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జన్మదినోత్సవం సందర్బంగా పింగల్ అన్న సేవాదల్ ఆధ్వర్యంలో ఘణంగా పింగల్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించి,గజమాలతో సత్కరించి,కేకు కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మన్నె బాలరాజు,నారగొని మహేష్,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ.మోయిన్,ఉపాధ్యక్షులు తుమ్మల నరసింహ రెడ్డి,పింగల్ అన్న సేవాదల్ ప్రధాన కార్యదర్శి ఎలుగల నరేందర్,తంగళ్ళపల్లి రవి,కాసుల అజయ్ కుమార్ గౌడ్,పొట్ట అంజి,తంతరరపల్లి అంజనేయులు,రమేశ్,కుశంగుల గణేశ,శేకర్,బింగి చంద్రశేకర్ యాదవ్,సుదర్శన్,నరేశ్,నాని,తదితరులు పాల్గోన్నారు.



# యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్ టిఐ (యూ/ఎఫ్)హుజురాబాద్

# టౌన్ కమిటీ కన్వీనర్ గా ఇప్పలపల్లి చంద్రశేఖర్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22

హుజురాబాద్: యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్ టిఐ (యూ/ఎఫ్)హుజురాబాద్ టౌన్ కమిటీ కన్వీనర్ గా పట్టణానికి చెందిన ఇప్పలపల్లి చంద్రశేఖర్ ను నియమించినట్లు ఫోరం ఫర్ ఆర్ టిఐ (యూ/ఎఫ్)ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామిరెడ్డి తెలిపారు. ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెన్ తెలంగాణ ఆధ్వర్యంలో హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ మరియు మండల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్ టిఐ (యూ/ఎఫ్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. హుజురాబాద్ టౌన్ కమిటీ కన్వీనర్ గా ఇప్పలపల్లి చంద్రశేఖర్, కో కన్వీనర్ గా పసుల స్వామి, టౌన్ సలహాదారునుగా కాగిత రాములు, మండల కమిటీ కన్వీనర్ గా బెల్లి సతీష్, కో కన్వీనర్ గా మొలుగురి మొగిలయ్య, మండల కమిటీ సలహాదారులుగా బండ లక్ష్మారెడ్డి, నియోజకవర్గం కో కన్వీనర్ గా కేదాసి శ్రీధర్ మరియు నియోజకవర్గ కో కన్వీనర్ గా పోలెపాక విల్సన్, సలహాదారులుగా కంకణాల జనార్దన్ రెడ్డిలకు నియామక పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తులసి లక్ష్మణమూర్తి, సంధ్యాల వెంకన్న, గూడూరు చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జన సముద్రం న్యూస్ అక్టోబర్ 23 హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ అలవాల రవికుమార్ సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం పట్టణంలోని శ్రీనగర్ కాలనీ లో ఉన్న జిప్సీ అనాధ శరణాలయం లో అలవాల రవికుమార్ రాధా వారి పెద్ద కుమారుడు అలవాల సాయి తేజ పుట్టినరోజు అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం జరిగినది



# కొమురం భీమ్ జయంతినీ ఘనంగా

# నిర్వహించిన కడెం కాంగ్రెస్ మండల నాయకులు

ఖానాపూర్ నియోజకవర్గం, (జన సముద్రం న్యూస్) అక్టోబర్ 22,

ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కొమురం భీమ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం కేంద్రంలోని కొమరం బీం విగ్రహం కి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొద్దుటూరి సతీష్ రెడ్డి మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ నిజాం కాలంలో కొమురం భీమ్ చేసిన పోరాటం, జల్ జంగిల్ జమీన్ అనే నినాదం తో పోరాట స్ఫూర్తి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రమేష్ వర్మ, జిల్లా నాయకులు శాంతాన్ రెడ్డి, కడెం మండల నాయకులు ముస్కు రాజు, రమేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రెంకల శ్రీనివాస్, తాళ్ల పెల్లి రమేష్, రహీమ్, బొడ్డు గంగన్న, లక్ష్మన్, కమలాకర్, దుర్గం రాజేష్, వెంకటి, రాజేశ్వర్, లచ్చన్న, గంగన్న, బ్రహ్మ చారి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా చిలకమరి శ్రీనివాస్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22

హుజురాబాద్: బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన చిలకమరి శ్రీనివాస్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పద్మశాలిల ఐక్యత కోసం పని చేస్తున్న, అదేవిధంగా ప్రాథమిక చికిత్స నిపుణుడుగా పని చేస్తున్న శ్రీనివాస్ భవిష్యత్లో బీసీ ఉద్యమ నిర్మాణానికి కృషి చేయాలని ఈ నియమకం చేపట్టినట్లు సంజయ్ కుమార్ తెలిపారు. గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేస్తూ పోరాటం చేయాలని ఆయన కోరారు. కాగా శ్రీనివాస్ నియామకం పట్ల పలువురు మిత్రులు, పద్మశాలి సేవా సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.




## తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీల్లో బంగారు పతకం సాధించిన పోలీస్ జాగిలం “జూనో” ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ నెల 16 నుండి 19వ తారీకు వరకు హైదరాబాద్,తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్-2024 పోటీల్లో పేలుడు పదార్థాలు (ఎక్సప్లోజీవ్స్)ను కనిపెట్టే విభాగంలో బంగారు పతకాన్ని సాధించిన జిల్లా పోలీస్ జాగిలం జూనో ను ఈరోజు ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో మొత్తం 21 పోలీస్ జాగిలాలు పాల్గొనగా అందులో “జూనో” అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని సాధించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు.జూనో హ్యాండ్లర్ హుస్సేన్ ను కూడా ప్రశంసించారు. ఇదే విధంగా జాతీయస్థాయిలో కూడా తన ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి బంగారు పతకాన్ని సాధించే విధంగా శిక్షణను ఇప్పించాలని సూచించారు.ఈ విధంగా బంగారు పతకం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చినందుకు జూనో కు ఎస్పీ రివార్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఆర్ఎస్సై శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో జూనియర్ లైన్ మెన్ మృతి.



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22: కరీంనగర్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో జూనియర్ లైన్ మెన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన మ్యాదరి సాయి రమణ(30) ఆముదాలపల్లిలో జూనియర్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి 8 గంటల తర్వాత విధులు నిర్వహించి తిరిగి స్వగ్రామమైన మల్యాలకు వెళ్తుండగా బ్రేక్ డౌన్ అయింది. మార్గమధ్యలో తుమ్మనపల్లి గ్రామం కాకతీయ కాలువ సమీపంలో స్పీడ్ బ్రేకర్ల వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో సాయి రమణ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలికి చేరుకొని పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన బీజేపీ నాయకులు

దామరచర్ల మండలం.అక్టోబర్ 22.(జనసముద్రం న్యూస్):

మండల పరిధిలోని తాళ్లవీరప్పగూడెం గ్రామంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోదాల కృష్ణంరాజు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు,ఇట్టి కాయక్రమానికి ముఖ్య అతిధిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం మదన్మోహన్ పాల్గొన్నారు,అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశ్రాంతి లేకుండా భారత దేశ ప్రజల కోసం పనిచేస్తు దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అందుకే యువత బీజేపీ పార్టీ వైపు మొగ్గు చూపి స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదుకు సిద్ధమౌతున్నారని అన్నారు,ప్రతి గ్రామంలో వున్న కార్యకర్తలు బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ సభ్యత్వ నమోదుకు కృషి చేయాలనీ అన్నారు.ఇట్టి కార్యక్రమంలొ అసెంబ్లీ ఓబీసీ మోర్చా చిలుకూరి సైదులు,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కూరాకుల రవీందర్,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు పెండెం సైదులు,మందాడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నేల 25 న వడపర్తి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం భువనగిరి మండల 8 మహాసభను జయప్రదం చేయండి

### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా




యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:-ఈ నేల 25వ తేదీన వడపర్తి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం భువనగిరి మండల 8వ మహాసభలో సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.మంగళవారం సుందరయ్య భవన్ భువనగిరిలో సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు పంటలకు సంబంధించిన రైతు బరోసా కింద డబ్బులు వెంటనే విడుదల చేసి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేసినారు.ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు.ఇప్పటికైనా అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని,రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని కోరినారు.ప్రధానంగా గత మూడు సంవత్సరాలుగా సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం,పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు.బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేయాలని,నిర్వాసితుల ఆదుకోవాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించామని అన్నారు.మూసీ జల కాలుష్యాన్ని అరికట్టాలని,ప్రత్యమ్నయంగా గోదావరి జిల్లాలు అందించాలని,వడపర్తి కత్వలోకి గోదావరి జలాలు అందించాలని అనేక పాదయాత్రలు పోరాటాలు నిర్వహించామని,ఇండ్లు ఇళ్ల స్థలాలు కావాలని,మిగులు భూములు పంపిణీ చేయాలని,డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ఇల్లు లేని పేదలకు పంచాలని,రైతులు వ్యవసాయ కూలీలు కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించామని తెలియజేశారు.ఈ పోరాటాలన్నింటిని ఈ మహాసభలో సమీక్షించుకొని రానున్న మూడు సంవత్సరాల కాలంలో మండల సమగ్ర అభివృద్ధి కోసం,మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం భూమి కోసం,కూలి కోసం,ఉపాధి కోసం కార్మికులు ,రైతులు, యువకుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కర్తవ్యాలను రూపొందిస్తామని నర్సింహ తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు,మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ,మండల కార్యదర్శివర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య,ఏదునూరి మల్లేశం,అన్నంపట్ల కృష్ణ,కొండమడుగు నాగమణి,మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య,మోటె ఎల్లయ్య ,కొండపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## టి ఎస్ సి బి చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా బొంగు సాయికుమార్ గౌడ్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన టిఎస్ సి బి వి రాష్ట్ర అధ్యక్షుడు



చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22 మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యకర్తల,విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చౌటుప్పల్ కోర్టు బార అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి, హైకోర్టు ప్రముఖ న్యాయవాది, నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలోభాగంగా మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ పట్టణంలో మునుగోడు నియోజకవర్గం కార్యకర్తల విస్తృత సమావేశాన్ని నిర్వహించడం చాలా సంతోషకరం ఈ సమావేశంలో చౌటుప్పల్ మండల తెలంగాణ సామాజిక చైతన్య వేదిక మండల అధ్యక్షునిగాబొంగు సాయికుమార్ గౌడ్ నీ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా అనేకమంది కార్యకర్తలు న్యాయవాది నర్రి స్వామి నీ శాలువులతో సన్మానించారు ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి నర్రి స్వామి దిశా నిర్దేశం చేస్తూ ఆర్టిఏ యాక్ట్ మరియు సామాజిక కార్యక్రమాల ద్వారా మన సంస్థను ప్రజల్లోకి తీసుకెళ్లి సేవలు అందించాలన్నారు బాధ్యతలు స్వీకరించిన బొంగు సాయికుమార్ మాట్లాడుతూ నా శక్తివంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తాను నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది నర్రి స్వామి గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు అనిమల్ల శ్రీరామ్, ముసాం చంద్రశేఖర్,పందుల వెంకటేశంగౌడ్, రావుల్, కృష్ణ సింగం, శ్రావణ్ కుమార్, సిలివేరు రమేష్, పులిగిల్ల శ్రీను,కొండ జంగయ్య శ్రీనివాస్ గౌడ్, గట్టు నాగరాజు ముదిరాజ్,సుంకరి సురేష్ గౌడ్,అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా గండి వీరేందర్ గౌడ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 22 హైదరాబాద్ భాగ్ లింగంపల్లి కేంద్ర కార్యాలయంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ మంగళవారం రోజున గండి వీరేందర్ గౌడ్ కి బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం జరిగింది, అ బాద్యత తో పాటుగా డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ గా బాధ్యతలు ఇవ్వడం జరిగింది..అదేవిధంగా డిస్ట్రిక్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెద్ద కాసు కుమారస్వామి యాదవ్ ను నియమించడం జరిగింది.ఈ సమావేశం లో బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి ఉద్యమ కారుడిగా తెలంగాణ జేఏసీ లో పనిచేసిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, యువకుడు ఉత్సాహవంతుడు గండి వీరేందర్ గౌడ్ కి జిల్లా అధ్యక్ష పదవి అవకాశం కల్పించి బీసీల అభ్యున్నతి మరియు బీసీల రాజ్యాధికారానికై నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు.. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ముంజాలా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ దాసు సురేష్ అన్నగారి నాయకత్వం లో మీ మందరం బీసీల రాజ్యం కోసంపనిచేయడం మాలాంటి యువకులను ప్రోత్సహించడం మరియు బీసీల అభ్యున్నతికై మా వంతు బాధ్యత నెరవేరుస్తామని చెప్పారు,అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ నా బహుజన జాతులు ఆర్థికంగా, సామజికంగా, రాజకీయంగా వెనుక కు నెట్టేయా బడ్డారని... నా బహుజన జాతుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని,.. చట్ట సభలాల్లో రాజకీయ రిజర్వేషన్లు,.. మీ మెంతో...మాకు అంత వాటా.. అనే నీనాదం తో ముందుకు పోతామణి,మా లాంటి బీసీ యువకులు అగ్రకులాల కింద పనిచేయడం మానేసి బీసీల రాజ్యం కోసం రాజ్యాధికారం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దాసు సురేష్ అన్న మరియు ముంజలా రాజేందర్ గౌడ్ న్యా యకత్వంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రామ,మండల,డివిజన్ మరియు జిల్లాల, పార్లమెంట్ వారీగా కమిటీలు వేస్తూ రానున్న రోజులలో ప్రతి నియోజకవర్గంలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వరంగల్ లో భారీ బహిరగసభ ఏర్పాటు చేసి బీసీల రాజ్యాధికారం సాధించడమే మా లక్ష్యం అన్నారు.నన్ను ప్రోత్సహించిన బీసీ ఉద్యమ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు గౌడ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్నగౌడ్,జేఏసీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ సమ్మెట వెంకన్న, బీసీ నాయకులు గాడిపెల్లి శేఖర్ గౌడ్ ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు



## ఏబీవీపీ కల్వకుర్తి నగర కార్యదర్శిగా అక్కి వంశీ గౌడ్

వెల్దండ,అక్టోబర్,22(జనసముద్రం న్యూస్)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి నగర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జరిగినటువంటి నూతన నగర కమిటీ ఎన్నికలో భాగంగా నూతన నగర కార్యదర్శిగా అక్కి వంశీ గౌడ్ ని ఎన్నుకోవడం జరిగింది.. వంశీ గౌడ్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9 ప్రారంభించడం జరిగింది అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ దేశంలోనే దాదాపుగా 50 లక్షల మంది విద్యార్థుల మెంబర్షిప్ తో అతిపెద్ద విద్యార్థి ఆర్గనైజేషన్ గా ఈరోజు నిరంతరం విద్యార్థి సమస్యల కోసం పనిచేస్తున్నటువంటి ఏబీవీపీలో నాకు బాధ్యత నిర్వహించే అవకాశం కల్పించినటువంటి పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తూ.. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈ దేశంలో ఎక్కడ ఏ విద్యార్థికి కష్టం వచ్చినా అది కాశ్మీర్ నుండి కన్యాకుమారి , అటాక్ నుండి కటక్ వరకు ఏ విద్యార్థికి కష్టం వచ్చినా అండగా ఉంటూ ఆ విద్యార్థి సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు కూడా పని చేసేటటువంటి విద్యార్థి సంస్థ ఎబివిపి మిగతా విద్యార్థి సంస్థలు వాళ్ల వాళ్ల రాజకీయ పార్టీల మనుగడ కోసం మరియు రాజకీయ పార్టీల అధికారాన్ని తీసుకురావడం కోసం పని చేస్తే ఒక్క ఏబీవీపీ మాత్రం ఈ దేశంలో కేవలం విద్యార్థి సమస్యలపైనే మరియు ఈ సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాల పైన నిజాయితీగా పని చేస్తున్నటువంటి సంస్థ అని తెలపడం జరిగింది.. విద్యార్థి పరిషత్ ఆందోళన కార్యక్రమాలు మాత్రమే కాకుండా ఎన్నో సంస్థాగతమైనటువంటి నిర్మాణాత్మక కార్యక్రమాలు సేవ లాంటి కార్యక్రమాలు.. విద్యార్థులను దేశభక్తులుగా తీర్చిదిద్దుతూ జాతీయవాదులుగా తయారు చేసే విధంగా ముందుకు నడుస్తున్నటువంటి విద్యార్థి సంస్థ ఎబివిపి అని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ నాగర్కర్నూల్ జిల్లా కన్వీనర్ శివశంకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంతి యాదవ్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



## స్వతంత్ర్య భారత ముద్దుబిడ్డలు పండిట్ అష్ఫాకుల్లా ఖాన్ 124వ జయంతి

### - ఆదివాసి ముద్దుబిడ్డ కొమరం భీమ్ 123 వ జయంతి ఘనంగా నిర్వహించారు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 22 మహాబబాబాద్ పట్టణ పరిధిలో ని నేతాజీ సేవా సమితి మానుకోట వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక కృష్ణ కాలనీ కంకర బోర్డ్ వద్ద అష్ఫాకుల్లా ఖాన్ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షేక్.యూసుఫ్ మేస్త్రి బేతోలు విచ్చేసి అష్ఫాకుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా నేతాజీ సేవాసమితి ఉపాధ్యక్షులు లక్ష్మణ్ విచ్చేసి మానుకోట బస్టాండ్ ఎదురుగా ఉన్న కొమరం భీమ్ విగ్రహం దగ్గర చిత్రపటాన్ని ఏర్పాటు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నేతాజీ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ స్వతంత్ర్య పోరాటంలో అష్ఫాకుల్లా ఖాన్ మరియు రాంప్రసాద్ బిస్మిల్ ఒక పాత్ర మరువలేనిది అని, స్వతంత్ర్య భారత చరిత్రలో వారిద్దరి స్నేహ సంబంధం ఎంతో మరువలేనిది అని గుర్తు చేస్తూ చంద్రశేఖర్ ఆజాద్ ,రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాకుల్లా ఖాన్ మన దేశ సంపదను బ్రిటిష్ వాడు దోచుకోకుండా కాపాడారు అని తెలియజేశారు మరియు తెలంగాణ ముద్దుబిడ్డ కొమరం భీమ్ గారు దేశ స్వతంత్ర్యం కోసం వారు చేసిన పోరాటాలను మరువలేనిది అని చెప్తూ యువత స్వతంత్ర్య సమరయోధులను గొప్ప వ్యక్తులను ఎన్నటికీ మరువకూడదని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి గంగాధర్, కోశాఅధికారి మైసరోహిత్, కన్వీనర్ బోనగిరి లక్ష్మీ నారాయణ, కో కన్వీనర్ ఒబ్బిలి శెట్టి రామకృష్ణ, సామ శ్రీనివాస్, శోభన్ బాబు, నితిన్ తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం23,అక్టోబర్,2024

# ఎస్ ఆర్ శంకరన్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (జనసముద్రం న్యూస్ ) గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని విద్యాధికారి కార్యాలయం కార్యాలయం వెనుక ఉన్న భవిత సెంటర్ లో శంకరం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ జిల్.మల్లేష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కన్వీనర్ తడబోయిన రామస్వామి యాదవ్ అనంతరం భవిత సెంటర్లో ఉన్న విద్యార్థులకు నోటి పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా ఆయన మాట్లాడుతూ
శంకరం చాలా గొప్ప వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వాలలో ముఖ్య కార్యదర్శిగా పనిచేసే ఆహార చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అలాగే కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ ప్రతిపాదించిన తనకు వద్దంటూతిరస్కరించిన గొప్ప వ్యక్తి అంటూ తెలియజేశారు



ఈకార్యక్రమంలో భవిత సెంటర్ అధ్యాపకురాలు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలి



జనసముద్రం న్యూస్ జమ్మికుంట (టౌన్):: ప్రతినిధి 22 అక్టోబర్ :
గతంలో ఒంటెల సుమ సత్యనారాయణ రెడ్డి మరియు వారి అనుచరులు సెప్టెంబర్ మాసం 2022 సంవత్సరంలో కరీంనగర్ వావిలాల పల్లి లో భారీ పేలుళ్లకు పాల్పడగా ఫిర్యాదులతో పాటు సాక్షులుగా ఉన్న రమాదేవి కుటుంబ సభ్యుల సాక్ష్యాన్ని రికార్డు చేశారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఆధారాలను సేకరించి స్థానిక సీసీ ఫుటేజీలతోపాటు వారి వద్ద ఉన్న ఆధారాలను సేకరించినారు. చర్య తీసుకుపోగా రమాదేవి మరియు వారి కుటుంబ సభ్యులను వేధింపు బెదిరింపులు ఆక్రమణలు అరాచకాలు వారి ఇంటిపై అక్రమ నిర్మాణాలు హద్దులు చెరిపివేతలు అనేక సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వాటన్నింటిపై ఎప్పటికప్పుడు అధికారులకు ఫిర్యాదు చేయగా , ఆగస్టు 9 2024 రోజున వారి ఇంటి పై హతమార్చే ప్రయత్నం చేయగా ఇంటి ఆవరణంలో ఉన్నటువంటి వస్తువులను ధ్వంసం చేసి విలువైన వస్తువులను తీసుకొని వాళ్ళ ఇంటి లో ఉన్న చెట్లను నరికి వేస్తూ మారణయుధాలతో బెదిరించడం జరిగింది. వారు గాయాలతో బయటపడగా అదే రోజు స్థానిక ఏసీపి కి వారికి ఫిర్యాదు చేయగా మరుసటి రోజు ఉదయం ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించి నేటికీ ఎలాంటి చర్య తీసుకుపోకపోవడం ఏమిటని పరువు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై ఈరోజు ప్రజావాణిలో రమాదేవి మరియు వారి కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కలిసి రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, అటవీ శాఖ సంబంధిత అధికారులు ఆయా ప్రాంతాన్ని పరిశీలించి నివేదికలతో పాటు శ్వేతపత్రం విడుదల చేసి కారకులైన వారందరిపై చటారీత్యా చర్య తీసుకోవాలని ప్రజావాణిలో రమాదేవి వారి కుమారుడు శ్రీనివాసు కోరడం జరిగింది. వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని లేని ఎడల ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు రమాదేవి మా ప్రతినిధితో తెలిపారు.

# మాలోత్ కోమటి దిన కార్యక్రమానికి హాజరైన కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం మరియు కాంగ్రెస్ నాయకులు





(జనసముద్రం న్యూస్ )అక్టోబర్22 (డోర్నకల్ డివిజన్) మహబూబాద్ జిల్లా కురవి మండలం లింగ తండా గ్రామంలోని మాజీ ఎంపీటీసీ మాలోత్ లింగ్యా నాయక్ మాతృమూర్తి మాలోత్ కోమటి దిన కార్యక్రమానికి హాజరైన కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం, కురవి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, మహబూబాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్ , డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ సుధాకర్, కురవి వీరభద్రకాళి ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్, కురవి మండల యూత్ నాయకులు కొర్ని అనిల్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాధ వీరభద్ర, శ్యామల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం చేతుల మీదిగా సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



(జనసముద్రం న్యూస్ )అక్టోబర్ 22 (డోర్నకల్ డివిజన్) ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు సీఎంఆర్ చెక్కులు లబ్ధి పొందిన లింగ్యా తండ(బి) గ్రామానికి చెందిన మాలోతు మౌనిక భర్త అశోక్, 60,000 /- గుగులోత్ రాంబాయి భర్త రామ్ లాల్ 34,000/- చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం, మహబూబాబాద్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రజనీకాంత్ , డోర్నకల్ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు ఇస్లావత సుధాకర్ , లింగ్యా తండ (బి) గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోతు హరిలాల్ నాయక్ , కురవి మండల్ టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాలోతు రమేష్ నాయక్ , కురవి మండల యూత్ నాయకులు అనిల్, శ్రీధర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.

# హుజురాబాద్ సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22: ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హుజురాబాద్ సిఐ గుర్రం తిరుమల్ గౌడ్ నీ హుజూరాబాద్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ హుజురాబాద్ మండల ప్రజలకు, శాంతి భద్రతలకు భంగం కలగకుండా మా యొక్క సేవలు మండల ప్రజలు వినియోగించుకుని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలంతా కూడా మాకు సహకరించాల్సిందిగా కోరారు.. కలిసిన వారిలో అపోలో టైర్స్ డీలర్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఉప్పు శ్రీనివాస్ పటేల్, చందుపట్ల జనార్ధన్, తోగరు బిక్షపతి, ఓం రాజ్ ఉన్నారు



# గోలి పింగల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

## తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ ,అక్టోబర్.22, బీబీనగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,దండెం ప్రభాకర్,బద్దం వాసు దేవరెడ్డి,సామల ప్రవీణ్ రెడ్డి,ఆల్వా గోపాల్ రెడ్డి,రాజేశ్వర్ గౌడ్,పంజలా ప్రవీణ్ గౌడ్,పళ్ళ భాస్కర్ రెడ్డి,మూడవత్ రాజేందర్ నాయక్ రాజేందర్ నాయక్,మూడవత్ రాములు నాయక్,గోపి నాయక్,ఉప్పలాంచి శ్రీకాంత్,వినోద్ నాయక్,రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గోలి పింగల్ రెడ్డి జన్మదినం సందర్బంగా వాకిటి శ్రీలత – చంద్ర శేకర్ రెడ్డి అధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్,అక్టోబర్.22, బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని మంగళ మైసమ్మ దేవాలయంలో కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జన్మదినంసందర్భంగావాకిటి శ్రీలత–చంద్రశేకర్‌రెడ్డిఅధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాదవితరణకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కొండమడుగు మాజీ సర్పంచ్ లత రాజేష్ బాబు, మాజీ సింగల్ విండో చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్ మరియు మాజీ జెడ్పిటిసిలు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు మాజీ సింగల్ విండో డైరెక్టర్లు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ వార్డ్ మెంబర్స్ మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ మరియు ప్రస్తుత దేవస్థానం కమిటీ చైర్మన్ కొండమడుగు అన్ని పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

# బిఆర్ఎస్ యువ నాయకుడు జెకె సాయి గౌడ్ ఘనంగా జన్మదిన వేడుకలు

**- మాజీ మంత్రి మల్లారెడ్డిని, స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసిన జెకే సాయి గౌడ్**





మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22 :
ప్రముఖ వ్యాపారవేత్త, నేరేడ్ మెట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెకె సాయి గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్బంగా జెకే సాయి గౌడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి మల్లారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాద పూర్వకముగా కలసి ఆశీర్వదం తీసుకున్నట్లు తెలిపారు. అదేవిదంగా పార్టీ అభివృద్ధికి,డివిజన్ సమస్యలు అధికారులకు, తమ దృష్టికి తీసుకు వచ్చి కృషిచెయాలనీ సూచించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యాక్రమములో బి ఆర్ ఎస్ నాయకులు ఎస్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలుచేస్తుంది



**- తడిసిన ధాన్యంపై అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు**
**- అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యంపై రైతులు దిగులు చెందద్దు**
**- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22 :
చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా.
మెదక్ జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా రైతులు పండించిన ధాన్యం పూర్తిగా తడిసిందని... అట్టి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మంగళవారం అన్నారు. మెదక్ జిల్లాలో ఎంత మేరా ధాన్యం తడిసిందో వ్యవసాయశాఖ అధికారులు నివేదికలను సిద్ధం చేస్తున్నారని, అట్టి నివేధికలను ప్రభుత్వానికి అందజేస్తామని పేర్కోన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యంపై రైతులు ఎవరు కూడా దిగులు చెందవద్దని ఆయన సూచించారు.

# హైదరాబాద్: చందానగర్ పీఎస్ పరిధిలో విషాదం

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం అక్టోబర్ 22
హెూటల్‌లో కుక్క వెంటపడటంతో.. మూడో అంతస్తు నుంచి పడి యువకుడి మృతి
తెనాలికి చెందిన ఉదయ్ (23)గా గుర్తింపు, రామచంద్రాపురం అశోక్‌నగర్‌లో ఉంటున్న ఉదయ్ స్నేహితులతో కలిసి వీవీఫ్రైడ్ హెూటల్‌కు వెళ్లిన ఉదయ్, మూడో అంతస్తు బాల్కనీలోకి వెళ్లగా వెంటపడిన కుక్క తప్పించుకునేందుకు కిటికీ నుంచి కిందకు దూకిన ఉదయ్ తీవ్రగాయాలతో మృతిచెందిన ఉదయ్, సీసీ కెమెరాలో రికార్డయిన కుక్క వెంటపడిన దృశ్యాలు సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.ఎస్.ఆర్ ని అభినందించిన ఎంపీ ఈటెల రాజేందర్...

## రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరవేస్తాం జె.ఎస్.ఆర్...

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 22 హుజురాబాద్. బీజేపీ సభ్యత్వ నమోదులో బీజేపీ రాష్ట కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి(జె ఎస్ ఆర్) వారి యొక్క రిఫరల్ లింక్ ద్వారా 6666 సభ్యత్వ మార్క్ దాటడం పై మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జెఎస్ఆర్ మాట్లాడుతూ..
హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు,కార్యకర్తల కృషి వల్లనే 6666 మార్క్ చేరుకోగలిగానని,జాతీయ వాదాన్ని సిద్దంతగా,దేశ రక్షణను లక్ష్యంగా భావించి ముందడుగు వేస్తున్న భారతీయ జనతా పార్టీ తలపెట్టిన 2024 సభ్యత్వ నమోదు మహాయజ్ఞంలో




పాలుపంచుకోవడం సంతోషంగా వుందని అన్నారు.
దేశంలో నరేంద్ర మోడీ పాలన పట్ల యువత, కార్మికులు,మహిళలుబీజేపీపార్టీలోచేరేందుకుముందు కువస్తున్నారని,కార్యకర్తలందరిని పార్టీ గుర్తిస్తుందని, పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని అన్నారు.గతంలో పాలించిన బిఆర్ఎస్ కి ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్‌పార్టీకితేడా ఏమి లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని ఎద్దేవా చేశారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ లో బీజేపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# మెట్రో రైల్ ఏర్పాటుకు కృషి: మంత్రి శ్రీధర్ బాబు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22:
మెట్రో రైల్ ఫేస్ -2 లో బాగంగా పారడైస్ నుంచి కొంపల్లి- మేడ్చల్ , జూబ్లీ బస్టాండ్ - అల్వాల్ మీదుగా శామీర్ పేట వైపు మెట్రో రైలు సౌకర్యాలన్ని కల్పించాలని కోరుతూ మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు,మాజీఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో కలిసి మంగళవారం రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.
నిత్యం రద్దీగా ఉండే మేడ్చల్ జిల్లా ప్రాంత వాసులు ట్రాఫిక్ సమస్యతో సతమతమౌతున్నారనీ , జూబ్లీ బస్టాండ్ నుంచి అల్వాల్ మీదుగా శామీర్ పేట వరకు, పారడైజ్ నుంచి కొంపల్లి మీదుగా మేడ్చల్ వైపు మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.
ఇప్పటికే ప్రణాళికలో ఉన్న జూబ్లీ బస్టాండ్ - షామీర్పేట్ సింగల్ డెక్ ఫ్లై ఓవర్ ని డబల్ డెక్ ఫ్లైఓవర్ గా మార్చాలని , అందులో మెట్రోని చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే డైరీ ఫార్మ్ నుండి మేడ్చల్ వరకు మెట్రో రూట్ ని కూడా మెట్రో పేస్-2 లో చేర్చాలని డిమాండ్ చేశారు.
తమకు మెట్రో రైలు సౌకర్యం కల్పించాలని పలు మార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. గత తొమ్మిది నెలలుగా, బోయిన్ పల్లి, కొంపల్లి, సుచిత్ర, మేడ్చల్లో పలుమార్లు ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు చేపట్టామనీ.. స్థానికులు మెట్రో సౌకర్యం లేకపోవడంపై నిరాశ వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.
హైదరాబాద్ నగరం మొత్తం మెట్రో విస్తరించింది కానీ ఉత్తరాన (నార్త్ హైదరాబాద్) ఉన్న ఏ ప్రాంతానికీ మెట్రో విస్తరణ జరగలేదు, ఇది చాలా అన్యాయమని, మాకు సమ న్యాయం జరగాలని, మిగతా ప్రాంతాలలో లాగా నార్త్ హైదరాబాదులోని ప్రజలు కూడా ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కోరుకుంటున్నారని డిమాండ్ చేశారు. మేడ్చల్, కొంపల్లి, సుచిత్ర, అల్వాల్, శామీర్పేట్ లాంటి అధిక జనాభా ఉన్న ఉత్తర హైదరాబాద్‌వాసులకుమెట్రోరైలువసతిలేకపోవటంతీ వ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు
నార్త్ హైదరాబాదులోని ప్రాంతాల నుండి ముఖ్యంగా కారా?నా, అల్వాల్, సుచిత్ర, కొంపల్లి, కండ్లకోయ మరియు మేడ్చల్ ప్రాంతాల నుండి ప్రతిరోజు 50 వేల మంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు హైటెక్ సిటీ మరియు గచ్చిబౌలి ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారని , ఎంతో తీవ్రమైన కాలుష్యంతో ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారని, అలాగే ప్రయాణంలో ఎంతో సమయాన్ని వృధా చేసుకుంటున్నారని వివరించారు. ఆఫీసులకి వెళ్లడానికి ఖచ్చితమైన సమయపాలన చేయడం కూడా కష్టంగా ఉందని చెప్పారు.
నార్త్ హైదరాబాద్ మెట్రో , ఇక్కడి ప్రజలకే కాకుండా మొత్తం నార్త్ తెలంగాణ జిల్లాలైన రంగారెడ్డి,మెదక్, కరీంనగర్,మెదక్,నిజామాబాద్ ఆదిలాబాద్ ప్రాంతవాసులకి ఒక ముఖ ద్వారం లాగా ఉపయోగపడుతుందని చెప్పారు.
మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులుగా మేడ్చల్, శామీర్పేటలను మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టులో చేర్చాలని ఉద్యమిస్తున్నా ఈ సమస్య అపరిష్కృతంగానే ఉందన్నారు. నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యతో ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు నానా ఇక్కట్లు పడుతున్నామనీ వెంటనే జూబ్లీ బస్ స్టాండు నుంచి శామీర్పేట్ కు మెట్రో లైన్ వేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్నారు.
పారడైజ్ నుంచి కొంపల్లి, కండ్లకోయ మీదుగా మేడ్చల్ కు మెట్రో లైన్ వేసి ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. నిత్యం వేలాది వాహనాలతో ఇక్కడి రహదారులు గజిబిజీగా ట్రాఫిక్ వలయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మెట్రో రైలు సౌకర్యాలన్ని కల్పించాలని కోరారు. ఇక్కడి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి , సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రాబోయే ఫేజ్ 2 మెట్రో విస్తరణ ప్రణాళికలో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.
సీఎం దృష్టికి తీసుకెళ్తా: మంత్రి హామీ ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పెరుగుతున్న జనసాంద్రతకు మెట్రో రైల్ ప్రయాణం ఒకటే సరియైన పరిష్కారం అని, తాను కూడా కరీంనగర్ వాస్తవ్యున్ని కాబట్టి నార్త్ హైదరాబాద్ కు మెట్రో అనుసంధానం ప్రాముఖ్యత తెలుసన్నారు.
ఈ విషయాన్ని తప్పకుండా సీఎం దృష్టికి తీసుకెళ్తానని, రాష్ట్ర పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మరియు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సమక్షంలో మాట ఇచ్చారు.
అలాగే 27 అక్టోబర్ రోజున, సీఎంతో జరిగే పిఏసి సమావేశంలో ఈ విషయాన్ని ఎజెండాలో చేర్చాలని అరికెపూడి గాంధీ కి సూచించారు.
మంత్రిని కలిసిన వారిలో మేడ్చల్ మెట్రో సాధన సమితి ప్రతినిధులు, వి.మహేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, జార్జ్ , మోహన్ రెడ్డి, చిరంజీవి , రాఘవేందర్, నార్త్ అల్వాల్ అసోసియేషన్ సభ్యులు భూపాల్ రెడ్డి, నర్సింగ్ రావు, గిరిధర్ రావు, దేవేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, ఫాతిమారెడ్డి తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్లోబల్ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22:
మేడ్చల్ మల్కాజ్గిరి ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శోభా రాణి , గ్లోబల్ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ మరియు సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్కాజ్గిరిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అయోడిన్ లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు.

డాక్టర్ శోభా రాణి మాట్లాడుతూ...,
అయోడిన్ లోపం వల్ల గోయిటర్, మానసిక అభివృద్ధి లోపం, గొయిటర్ , హైపోథైరాయిడిజం , క్రెటినిజం , నవజాతి శిశువుల్లో మరియు పిల్లల్లో బుద్ధిలోపాలు,మానసికఅభివృద్ధిలోపం,జన్యుపరమైన లోపాలు,వృద్ధిమందగింపు,వంధ్యత్వం,మూత్రపిండాల సమస్యలు వంటి అనేక వ్యాధులు సంభవిస్తాయని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం వారం పట్ల



ప్రత్యేక దృష్టి పెట్టాలని, వచ్చే వారం రోజులలో జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, ప్రజా చైతన్య కార్యక్రమాలు, స్కూల్స్ మరియు ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులునిర్వహించాలని ఆదేశించారు . అయోడిన్ లోపనివారణలోభాగంగాసరైనఆహారం తీసుకోవడం, సాధారణమైన ఉప్పు కాకుండా అయోడిన్ కలిగిన ఉప్పును వినియోగించడం వంటి అలవాట్లను



ప్రజలు పాటించాలనే అంశాన్ని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డా విజయ నిర్మల , డా వినోద్, లింగాల అక్షయ్ కుమార్, తెరిస్సా , రిపోర్టింగ్ అధికారులు వేణు గోపాల్ , రాము , బాలరాజు , జోసెఫ్ జానకమ్మ, వెంకటేశ్వర్లు , ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్.

జనసముద్రం న్యూస్:(అక్టోబర్ 22)హుజురాబాద్.
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.కరీంనగర్ లోని పలు పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన దాదాపు 1000 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.విద్యార్థుల సందర్శనార్థం పోలీసు శాఖలోని వివిధ విభాగాల పనితీరును తెలిపే విధంగా పరేడ్ గ్రౌండ్ నందు పలు స్టాల్ లను ఏర్పాటు చేశామన్నారు.పోలీసులువాడే తుపాకుల ప్రదర్శన,పోలీసు జాగిలాల ప్రదర్శన, సైబర్ క్రైమ్, యాంటీ నార్కోటిక్ సెల్ , షీ టీమ్, ట్రాఫిక్ పోలీసుల పనితీరు,అల్లరి మూకలను చెదరగొట్టుటకు వాడే స్మోక్ గన్ లు ,వజ్ర వాహనాలను మరియు కమాండ్ కంట్రోల్ వాహనాలను ప్రదర్శన కొరకు ఉంచామని వాటన్నిటిపై విద్యార్థులకు అవగాహన




కల్పించామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (శాంతి భద్రతలు) ఎ. లక్ష్మీనారాయణ,అడిషనల్ డీసీపీ (ఏ ఆర్) అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏ.సీ.పీ లు విజయ్ కుమార్, మాధవి,నరేందర్,రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్,శ్రీధర్ రెడ్డి, కుమార స్వామి మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ

## పోలీస్ సేవ సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరం ఏ సందర్భంలోనైనా ముందు వరుసలో ఉండేది పోలీస్ మాత్రమే.







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22
పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ ఐపీఎస్ అధ్వర్యంలో
మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రూ సెంటర్ కూడలి, అక్కడి నుండి మోడల్ మార్కెట్ మీదిగా అంబేద్కర్ విగ్రహం, కోర్ట్ ముందు వరకు కొవ్వొత్తుల ర్యాలి పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలు ఉట్టి పడే విధంగా పోలీస్ తియ్యని దేశభక్తి గీతాలతో పోలీస్ అమరవీరుల యొక్క త్యాగాలను, వారి సేవలను గురించి ప్రజలకు తెలియజేస్తూ వారి యొక్క కీర్తి ప్రతిష్టలను కొనియాడుతూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ పోలీసుల సేవ ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుంది. ఈ సందర్భాలలో కొన్ని కష్టమైనా, ప్రజా రక్షణ కోసం పనిచేయాల్సి వస్తుంది. ఇందులో త్యాగాలు కూడా ఉంటుంది. 24×7 ప్రజా సేవకోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. వీరి త్యాగాలను ఎప్పటికీమర్చిపోకూడదని యస్.పి తెలియజేసారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలో భాగంగా ఓపెన్ హౌస్, క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు, హెల్త్ క్యాంపు, రక్త దాన శిభిరం లాంటి కార్యక్రమాలు నిర్వహించ్చునట్లు ఎస్పీ తెలిపారు.
ఈ కార్యక్రమంలొ డిఎస్పీ తిరుపతి రావు, సి.ఐ లు, ఆర్.ఐ లు, యస్.ఐ లు, ఆర్.యస్.ఐ లు మరియు పోలీస్ సిబ్బంది ప్రజలు, విద్యార్థులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు

## పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముద్దం తిరుపతి



చొప్పదండి(జనసముద్రం న్యూస్)అక్టోబర్ 22:
గత కొన్ని సంవత్సరాలుగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా సేవలందించిన ముద్దం తిరుపతి గౌడ్. పార్టీలో ప్రతీ ఒక్క కార్యకర్తను నాయకులను కలుపుకొని గత ఎన్నికల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విజయంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నాడు.. ఆయన మాట్లాడుతూ.. తనకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర రవాణా శాఖ బిసి వెల్ఫేర్ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం గారికి పదవిలో ఉన్న ఎనిమిది సంవత్సరాల సమయంలో తనకు అన్ని విధాలుగా సహకరించిన చొప్పదండి పట్టణ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు. చొప్పదండి మండల ప్రజలకు పట్టణ ప్రజలకుహృదయపూర్వక ధన్యవాదాలుతెలుపడంజరిగింది

# మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో నిర్మాణంలో భాగంగా





కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం అక్టోబర్ 22
నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం మరియు ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

# లింక్ రోడ్ల ఏర్పాటుతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం, ప్రయాణ దూరం తగ్గించవచ్చు: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం అక్టోబర్ 22
పేట్‌బషీరాబాద్‌లోనిఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని లింకు రోడ్ల పనులపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద హైదరాబాద్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ ఆర్ డి సి ఎల్), జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**అభివృద్ధి పనుల్లో భాగంగా...**

1) ఎన్.హెచ్ 44 నుంచి ఫాక్స్ సాగర్ మీదుగా రాంరెడ్డి నగర్ ఇండస్ట్రియల్ ఏరియా వరకు 29 కోట్లతో....

2) కైసర్ నగర్ హనుమాన్ టెంపుల్ నుంచి గాజులరామారం మిథిలా నగర్ వరకు 36 కోట్లతో...

3) ప్రగతి నగర్ నుంచి ఎల్లమ్మ బండమీదుగా



మహాదేవపురం వెటర్నరీ హాస్పిటల్ వరకు 30 కోట్ల రూపాయలతో లింకు రోడ్డు పనులను చేపట్టనుండగా అదేవిధంగా భూదేవి హిల్స్ లింకు రోడ్డు పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు.

ఈసందర్భంగాఎమ్మెల్యేకెపి.వివేకానంద్మాట్లాడుతూ లింకురోడ్ల అభివృద్ధితో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతోపాటు దూరం తగ్గుతుందన్నారు. లింక్ రోడ్డు పనుల అభివృద్ధిపైఅధికారులుఇతరవిభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎవ్వరికీ అసౌకర్యం కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డిప్యూటీ కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసిపి సురేందర్ రెడ్డి, టిపిఎస్ రమేష్, న్యాక్ ఇంజనీర్ జయశ్రీ , విజయ్ కుమార్, విట్టలయ్య, హెచ్ఆర్డి సిఎల్ అధికారులు జెరెమయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు










జనసముద్రం న్యూస్ (హుజురాబాద్) :
వీణవంక మండలం నర్సింగాపూర్ ముద్దుబిడ్డ పెన్నిధి యువ నాయకుడు, అతిథి డెవలపర్స్ అధినేత రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి స్వగృహంలో సమక్షంలో, యువ సైన్యం ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకున్నారు. వేడుకల్లో రాకేష్ రెడ్డి యువ సైన్యం అధ్యక్షులు సతీష్ ఆధ్వర్యంలో వాడవాడనా వారి పెక్సీలు ఏర్పాటు చేసి, స్వగృహంలో పెద్ద కేక్ జన్మదిన వేడుకల్లో రాకేష్ రెడ్డి కేక్ కట్ చేయగా, అభిమానులు పూల గుచ్చాలను అందజేస్తూ ,కాలువలు కప్పుతో, గజమాలతో సత్కరిస్తూపెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో యువ సైన్యం సతీష్ యాదవ్, విద్యాసాగర్, రామయ్య సార్ మద్దుల ప్రశాంత్ పటేల్, మేకల శ్రావణ్, కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చొరవతో రోడ్డు పనులకు 15.50 లక్షలు మంజూరు

## కూన శ్రీశైలం గౌడ్ కి ధన్యవాదాలు తెలిపిన కైసర్ నగర్ వాసులు

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం అక్టోబర్ 22
గాజులరామరం 125 డివిజన్ లోని కైసర్ నగర్ లో రోడ్లు అధ్వాన్నంగా ఉండడంతో, స్థానికులకు రాకపోకలకుతీవ్ర ఇబ్బందులు కలుగుతుండటంతో.. ..ఈ విషయాన్ని కైసర్ నగర్ వాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. కూనశ్రీశైలంగౌడ్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి... ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు , జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ప్రభుత్వం తరపున సిసి రోడ్ నిర్మాణానికి 15.50 లక్షలు మంజూరు చేసింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చొరవతో 15.50 లక్షలు మంజూరు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, రోడ్లను పరిశీలించడానికి విచ్చేసిన కూన శ్రీశైలం గౌడ్ స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.
ప్రస్తుత కుత్బుల్లాపూర్ఎమ్మెల్యే సమస్యలను పట్టించుకోకుండా , పాలనను గాలికి వదిలేశారని



కాలనీ వాసులు మండిపడ్డారు. నియోజకవర్గంలో పనులు జరగకుండా అడ్డుపడుతున్న ఎమ్మెల్యే... ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా చూస్తున్నారని విమర్శించారు. బస్తీల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్యే అన్నారు.
ఈ కార్యక్రమంలో మహ్మద్ తౌసీఫ్, జమీల్ పాషా,



జబ్బార్, రాములు, దావూద్, సలీం, రంగయ్య, ఫయాజ్, హబీబ్, భవాని, శ్రీనివాస్, రసూల్, ఖాజా భాయ్, మున్నా, ముక్తార్, అక్రమ్, అలీం, మహబూబ్, బుచ్చిరెడ్డి, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# హుజురాబాద్ సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



కరీంనగర్ జిల్లా ప్రతినిది
, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 22:
ఇటీవలనూతనంగాబాధ్యతలు స్వీకరించిన హుజురాబాద్ సిఐ గుర్రం తిరుమల్ గౌడ్ నీ హుజూరాబాద్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ
హుజురాబాద్ మండల ప్రజలకు, శాంతి భద్రతలకు భంగం కలగకుండా మా యొక్క సేవలు మండల ప్రజలు వినియోగించుకుని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలంతా కూడా మాకు సహకరించాల్సిందిగా కోరారు.. కలిసిన వారిలో అపోలో టైర్స్ డీలర్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఉప్పు శ్రీనివాస్ పటేల్, చందుపట్ల జనార్ధన్, తోగరు బిక్షపతి, ఓం రాజ్ ఉన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram